ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. HV1 39

★★★★ Telephones 74212. 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : వార్ల వెంకటేశ్వరరావు

123497

సంపుటి 16 సంచిక 285 | విజయవాడ ఏప్రిల్ 20, 1976 మంగళవారం. | 6 పేజీలు 25 పైసలు

పర్వతారోహకులకు అసిధారా వ్రతం

న్యూఢిల్లీ ఏప్రిల్ 19— హిమాలయ పర్వత శ్రేణులలోని రెండు సందాదేవి శిఖరాలను కలిపే దారిలో ఇంతవరకు ఎవరూ నడవలేదు ఈ దారి పొడవు మూడు కిలోమీటర్లు ఇరుప్రక్కల 2500 మీటర లోతు గల లోయలు పదునైన కత్తి అంచులాంటి దారి. ఈ దారిలో ప్రయాణం చేయడానికి ఇండో-జాపనీస్ బృందం రేపు పక్కడనుంచి బయలుదేరుతున్నది.

రక్షిత వన్య జంతువుల చోరీ

న్యూఢిల్లీ ఏప్రిల్ 19— ఆఫ్రికాలోని సెరెంగేటిలో రక్షిత వన్య జంతు కేంద్రం వుంది. ఇది ప్రపంచంలో ప్రసిద్ధి పొందిన నేషనల్ పార్క్‌లలో ఒకటి. దీనినుంచి 1975 వ సంవత్సరంలో 2,700 జంతువులను ఎత్తుకొనిపోయారు. దీని రక్షకోద్యోగులు 523 మందిని అరెస్టు చేశారు. జంతువులను పట్టుకొనడానికి వేసిన 3,015 వలలను వారు నిర్మూలించారు. ఈ కేంద్రం నుంచి అంతకు క్రితం సంవత్సరంలో 960 రక్షిత జంతువులను మాత్రమే అపహరించారు. ప్రపంచ వన్య జంతు రక్షణ సంస్థ ఈ విషయాలను వెల్లడించింది.

పట్టణ ఆస్తుల పరిమితి చట్టం అమలులో చిక్కుల నివారణ

అవసరమైతే సవరణలు చేయగలమని విజయవాడలో శ్రీ రఘురామయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 19— పట్టణ ఆస్తుల పరిమితి చట్టం అనేకమైన చిక్కులలో కూరుకుపోవడమే కాక, దీన్ని అమలు జరపడంలో ఆ యా ప్రాంతాలలో ఎదురయ్యే ప్రత్యేక పరిస్థితులకు అనుగుణమైన సవరణలను చేయడం జరుగుతుందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడిక్కడ చెప్పారు.

ఢిల్లీకి పది కిలోమీటర్ల పరధిలోగల ప్రాంతం చట్టం కిందకు వస్తుందని పేర్కొనడం జరిగిందని, అయితే పదవ కిలోమీటర్ సరిగ్గా ఫరీదాబాద్‌లోకి వచ్చి ఆగిందని, చట్టం అమలు జరపవలసిన ప్రాంతం ఆపల ఇంకా ఎంతో ఎక్కువ ఉన్నదని అన్నారు. అదేవిధంగా బొంబాయి పరిసరాల ప్రాంతాలలో విభిన్న దృష్టాంతాలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయని, వీటన్నిటినీ దృష్టిలో చట్టానికి ఎప్పటికప్పుడు అవసరమైన సవరణలు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

అయితే సవరణ చేయడం, అసలు తీర్మానం చేయడమంతటి పెద్ద ప్రాసీజర్‌లో కూడుకున్న కార్యక్రమమని, అందువల్ల ఈ ప్రాసీజర్‌ను సరళం చేసేందుకు రాజ్యాంగ సవరణ చేయాలన్న ప్రతిపాదన కూడా వున్నదని శ్రీ రమురామయ్య తెలిపారు.

శ్రీ రమురామయ్య నేటి ఉదయం ఇక్కడకు సమీపంలోని గుణదలలో శ్రీ రాజా సహకార గృహ నిర్మాణ సంఘం కార్యాలయ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. భవన నిర్మాణానికి 38 వేల వ్యయం అయింది. సభకు పి. పి. సి అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ అందివిల్లి సూర్యనారాయణ అంతకుముందు చేసిన ప్రసంగాన్ని శ్రీ రఘురామయ్య ప్రస్తావించి, భవన నిర్మాణ సంఘాల బాధ్యతలు పెరుగుతున్న కాలాలలో ఇసుమడించి నున్నదని నిరాశపడవలసిన అవసరంలేదని అన్నారు. ప్రభుత్వం ఇళ్ళ నిర్మాణానికి ఎక్కువగా నిధులు సమకూర్చాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు.

పట్టణ ఆస్తుల పరిమితి చట్టంవల్ల లభించే మిగులు భూమిలో ప్రభుత్వంకాక, లేక ప్రభుత్వం అనుమతిలో సహకార సంఘాలు కాని భవన నిర్మాణం జరపవలసి వుంటుందని, వ్రయివేటు వ్యక్తుల భవన నిర్మాణం బాగా తగ్గిపోతుందని ఆయన అన్నారు. విజయవాడలో భవన నిర్మాణం పట్ల అలక్ష్యం చూపుతున్నారన్న విమర్శ సరికాదని ఆయన అన్నారు. పట్టుదలలో, చిత్త శుద్ధితో పనిచేసినప్పుడు ఇక్కడిహాడి సహకార సంఘాలు విజయవంతంగా భవనాల నిర్మాణం జరపడం సాధ్యపడుతుందని శ్రీ రమురామయ్య సలహా ఇచ్చారు.

ప్రతివారికి వుండడానికి నీడ వుండాలన్న ప్రధాన మంత్రి 20 అంశాల కార్యక్రమం లక్ష్యానికి అనుగుణంగా ఇప్పటికి పేదలకు 60 లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందని, మొత్తం 120 లక్షల మంది ఇలాంటివారు వున్నారని ఆయన తెలిపారు. ఇప్పటి జనాభా ప్రకారం చూసినప్పటికి, 150 లక్షల ఇళ్ళు అవసరమవుతాయని, వీటి నిర్మాణానికి ఎంత డబ్బు అవసరమవుతుందో ఆలోచించవలసిందని ఆయన అన్నారు

అయినప్పటికీ పరిమితమైన నిధులలోనే ఎక్కువమందికి ధనం అందజేయాలన్న లక్ష్యంతో సంఘాలు లేగి చెల్లించే వాయిదాల సంఖ్యను 12 కు తగ్గించడం జరిగిందని ఆయన అన్నారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ ప్రసంగిస్తూ వామపక్షాలు పున్న గృహనిర్మాణ సహకార సంఘాలకు రాజధానిలోనే కాక ఇతర ప్రాంతాలలోని వారికికూడా సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ అందివిల్లి సత్యనారాయణ కేంద్ర మంత్రికి స్వాగత పత్రం సమర్పిస్తూ, గుణదల, నిడమానూరులలో రెండు కాలనీల నిర్మాణానికి తమ సొసైటీ సంకల్పించిందని. ఋణం పొందడంలో సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాయితీల సంఖ్య 20కి పెంచాలని ఆయన కోరారు. జీవిత బీమా సంస్థ మహారాష్ట్రకు 80 కోట్లు ఇవ్వగా, ఆంధ్రప్రదేశ్‌లో ఆరు కోట్లు మాత్రం ఇచ్చిందని ఆయన కేంద్ర మంత్రికి విన్నవించారు.

సంఘం కార్యదర్శి శ్రీ మాలెంపాటి సరనయ్య ముఖ్య అతిథిని పూలమాలలతో సత్కరించారు. శ్రీ ఎమ్. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.



కృష్ణా జిల్లా గుణదలలో హౌసింగ్ కాలనీకి చెందిన భవనాల ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య. వేదికపై పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణను కూడా ఫొటోలో చూడవచ్చు.

"వైద్య విద్యా విధానంలో తీవ్రమైన మార్పులు"

—కేంద్ర ఆరోగ్యమంత్రి వెల్లడి

ఆగ్రా, ఏప్రిల్ 19— వైద్య విద్యకు సంబంధించి జాతీయస్థాయిలో బోర్డును నెలకొల్పడంతో దేశంలోని వైద్య విద్యా విధానంలో తీవ్రమైన మార్పులు తీసుకురావడం జరుగుతుందని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డాక్టరు కరణ్‌సింగ్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

ఎస్. ఎన్. మెడికల్ కాలేజి స్నాతకోత్సవం సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, జాతీయబోర్డు ఉన్నతస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తుందని, దీనివల్ల భారతీయులు విదేశాలకు మెడికల్ డిగ్రీల కోసం వెళ్ళవలసిన అవసరం తప్పుతుందని చెప్పారు.

దేశంలో ప్రతి ఏటా 12 వేల మంది వైద్య పట్టభద్రులు తయారవుతున్నట్లు ఆయన వెల్లడించారు.

వ్యాధికి మందు ఇచ్చి తగ్గించడంకన్న, రాకుండా నిరోధించడం కోసమే ఎక్కువ శ్రద్ధ చూపాలని డాక్టర్ కరణ్‌సింగ్ అన్నారు.

దేశంలోగల వంద వైద్య కళాశాలలు గాను ఒక్కొక్క కాలేజీ పర్యవేక్షణలో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వుండాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలలో మరింత చురుకుగా పాల్గొని, చిన్న కుటుంబాల గురించి ప్రజలకు వివరించవలసిందిగా ఆయన వైద్యులను కోరారు.

విశ్రాంతిలో కూడా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రధాని ఇందిర

సిమ్లా, ఏప్రిల్ 19— ఇక్కడ విశ్రాంతి తీసుకొంటున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తన అధికార కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూఢిల్లీ నుంచి వచ్చిన ఆఫీసు ఫైళ్ళను ఆమె పరిశీలిస్తున్నారు.

విజయవాడ చుట్టూ పెక్కు గ్రామాలకు పట్టణ ఆస్తుల చట్టం వర్తింపు: కృష్ణా జిల్లా కలెక్టర్ ప్రకటన

విజయవాడ, ఏప్రిల్ 19—విజయవాడలో పట్టణ ఆస్తుల పరిమితి చట్టం అమలుకై దందదురోడ్డులో మొహియుద్దీన్ ఎస్టేట్‌లో గల భవనంలో కార్యాలయం ఏర్పాటు చేశామని, అది స్పెషల్ ఆఫీసర్ పర్యవేక్షణలో పుంటుందని కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. సంతానం నేడొక ప్రకటనలో తెలియజేశారు.

1976 పట్టణ ఆస్తుల చట్టంలోని వివిధ దశలను ఈ స్పెషల్ ఆఫీసరు అమలు పరుస్తారని కూడా శ్రీ సంతానం తెలిపారు. చట్టం కాపీలు, అవసరమైన ఫారాలు స్పెషల్ ఆఫీసర్ వద్ది అమ్మకానికి లభిస్తాయని ఆయన చెప్పారు.

చట్టంలో భాగంగా 1975 ఫిబ్రవరి 17 వ తేదీనాటికిగాని, అంతకుముందుగాని, తర్వాతగాని చట్టంలో పరిమితికి మించి ఎక్కువ భూమి స్థలం పున్నవారుగాని, భవనం పుంటే, ఎక్కువ భూమి పున్న వారుగాని స్పెషల్ ఆఫీసుకు తమ వివరాలు ఇవ్వవలసి వుంటుంది. ఆ నోటీసు ప్రకారం, 27-2-76 నుంచి 120 రోజులలోగా అనగా చట్టం అమలు ప్రారంభమైన దినంనుంచి 120 రోజులలోగా స్థలం ఎక్కడనున్నది, దాని విస్తీర్ణం తెలియజేయవలసి వుంటుంది. విజయవాడ పట్టణానికి సంబంధించి ఖాళీ స్థలాలు పరిమితి 1,500 చదరపు మీటర్లు

విజయవాడలో చట్టం వర్తించే ప్రాంతం "సి" తరగతి క్రిందికి వస్తుంది. దానిలో విజయవాడ మున్సిపాలిటీ, పటమట, గుణదల పంచాయతీలు విజయవాడ మున్సిపాలిటీ, పటమట, గుణదల పంచాయతీలకు చుట్టూ బయట కిలోమీటర్ల ప్రాంతం చేరి వుంటుంది.

ఈ విధంగా చట్టం వర్తించే ప్రాంతం గుంటూరుజిల్లాలోని కొన్ని గ్రామాలకు కూడా విస్తరిస్తుంది. ఈ విధంగా చట్టం వర్తించే ప్రాంతంలో చేరిన గ్రామాలలో భగానిపురం, గొల్లపూడి, సూరాయపాలెం, రాయనపాడు (కొంతభాగం). ఏనికాడ్, జక్కంపూడి, వేమవరం (కొంతభాగం), ఆంపూరం, ఫిర్యాదిపైనవరం, పాయకాపురం, పాతపాడు, కుందేవారి కండ్రిక, నున్న, రామచంద్రపురం. (కొంతభాగం), పెదపాపులూరు, ముస్తాబాద, రామవరప్పాడు ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, కానూరు, పోరంకి, గుణదల (కొంతభాగం) వస్తుంది. కాపీలు పోస్టు ద్వారా పంపుతారు. కాపీలు కావలసినవారు స్పెషల్ ఆఫీసరు. కాంపిటెంట్ అథారిటీ అర్బన్ లాండ్ సీలింగ్ విజయవాడనుంచి పొందవచ్చును.

దీనికి సంబంధించిన ఉత్తర, ప్రత్యుత్తరాలు స్పెషల్ ఆఫీసరు. కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ లాండ్ సీలింగ్స్, మొహియుద్దీన్ ఎస్టేట్స్, విజయవాడ-10 చిరునామాతో జరపవచ్చును.

కాంపిటెంట్ అథారిటీ 60 రోజులలోగ బదిలీకి అనుమతించిన ఎత్తంలో, అన్నలాన్సు లేదా భవనాన్ని కొనుగోలు చేసే ఉద్దేశ్యం కాంపిటెంట్ అథారిటికి లేదని, బదిలీ చేసుకొన పట్టునని భావించవచ్చును.

నివాస భవనాల నిర్మాణాన్ని కూడా ఈ చట్టం క్రమబద్ధం చేస్తుంది.

విజయవాడలో చట్టం వర్తించే ప్రాంతాలకు సంబంధించి, నిర్మించతగిన భవనం విస్తీర్ణం పరిమితి 500 చదరపు మీటర్లు కొన్ని కేసుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని మినహాయించడానికి వీలుంటుంది.

చట్టం అమలుకు సంబంధించిన ఏ సమాచారమైనా స్పెషల్ ఆఫీసరు, కాంపిటెంట్ అథారిటీ అర్బన్ లాండ్ సీలింగ్ విజయవాడనుంచి పొందవచ్చును.

దీనికి సంబంధించిన ఉత్తర, ప్రత్యుత్తరాలు స్పెషల్ ఆఫీసరు. కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ లాండ్ సీలింగ్స్, మొహియుద్దీన్ ఎస్టేట్స్. విజయవాడ-10 చిరునామాతో జరపవచ్చును.

లోకం తీరు

"ఇంటెక్షన్ నెప్పిగా ఉందా, ఒకటే చేయి చూసుకుంటున్నావు?"

"లేదండి, చేతి గాజులు లెక్కపెట్టుకుంటున్నాను, వున్నాయో లేవో అని!"

ఉపగ్రహం టెలివిజన్ ప్రసారాలవల్ల పిల్లలలో విద్యపట్ల శ్రద్ధాసక్తుల వృద్ధి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— ఉపగ్రహం ప్రచారం చేసే టెలివిజన్ ప్రసారాల ద్వారా విద్యార్థులకు విద్యాబోధన గరపే పథకం క్రిందగల గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలకు విద్యార్థులు హాజరు కావడం నూటికినూరు వంతులు పెరిగినట్లు దూరదర్శన్ డైరెక్టర్ జనరల్ శ్రీ వి. వి. కృష్ణమూర్తి తెలియజేశారు.

ఇంతకు పూర్వం దాదాపు నిర్మానుష్యంగా వున్న పాఠశాలలు ఇప్పుడు పిల్లలు పెద్దలను పమానంగా ఆకర్షిస్తున్నవని, ఇందుకు కారణం ఉపగ్రహం ప్రసారం చేసే ప్రాథమిక పాఠశాలల పిల్లల పాఠాలేనని కూడా ఆయన అన్నారు.

కార్యక్రమం చూసిన తరువాత పిల్లలు పాఠాలు శ్రద్ధగా చదువుతున్నారని శ్రీ కృష్ణమూర్తి పేర్కొన్నారు.

ఇండియాచే విదేశాలనుంచి 21 నౌకల కొనుగోలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—ఐదవ ప్రణాళికాంతానికి ఇండియా వివిధ దేశాల నుంచి కనీసం మరి 21 నౌకలను కొనుగోలు చేస్తుంది.

16 నౌకలకోసం ఇప్పటికే ఆర్డర్లు ఇవ్వడం జరిగింది. వీటిలో 8 యుగోస్లావియా 4 స్వీడన్. రెండు డచ్ మే నియాలనుంచి. బ్రిటన్, బెల్జియం నుంచి ఒక్కొక్కటి చొప్పున సప్లయి అవుతాయని అధికార వర్గాలు తెలిపాయి.

ఒక్కొక్కటి 13 819 డి. డబ్లు. టి. శక్తిగల మరి ఐదు నౌకలను తూర్పు జర్మనీ నుంచి సేకరించడానికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయి.

ఇదిగాక జపాన్ నుంచి అదు, పశ్చిమ కొరియానుంచి మూడు నౌకలకొనుగోలుకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి

పరపతి నిబంధనలుఅనుకూలంగావుంటే నౌకల సరఫరా నిమిత్తంఇండియా, ప్రైవేటులో ఒప్పందానికి రాగలదని అధికార వర్గాలు తెలిపాయి.

పశ్చిమ తీరంలో స్మగ్లర్ల నిలయంలో కేంద్రమంత్రి పర్యటన

మంగుళూరు, ఏప్రిల్ 19— స్మగ్లర్ల నిలయంగా ఒకప్పుడు పేరొందిన కాపర్ గోడ్‌లో కేంద్ర ప్రభుత్వ రెవిన్యూ, బ్యాంకింగ్ శాఖల మంత్రి శ్రీ వి. డి. మజిథియా నిన్న పర్యటించారు కాసర్‌గోడ్ ఇక్కడకు 48 కిలోమీటర్ల దూరంలో వున్నది. చాటుగా సరకులను చేరవేసే వాడుకలు ఇంతకుముందు దిగుమతాయిన పెక్కు ప్రదేశాలను కేంద్ర మంత్రి సందర్శించారు.

పశ్చిమ తీరంలో స్మగ్లర్లకు పెద్ద సింహద్వారంగా ఉపయోగపడిన చంద్రగిరి నది ముఖద్వారంవద్ద కస్టమ్స్ శాఖ అధికారులతో కలసి ఆయన నౌకలో ప్రయాణం చేశారు.

హరిజనులకు పంచిపెట్టిన భూములు అన్యాక్రాంతం కాకుండా చట్టం: ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరువూరు, ఏప్రిల్ 19— హరిజనులకు ప్రభుత్వం ఇచ్చే భూములను బాకీ అమ్మడానికి వీలులేకుండా నిషేధించి, అట్టి భూములను కొనే వారినికూడా శిక్షించే అవకాశం వుండే శాసనం ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో అమలులోకి రానున్నదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడి చెప్పారు.

రాష్ట్రంలో భూదానోద్యమం పదవ వార్షికోత్సవం సందర్భంగా నిన్న సాయంత్రం జరిగిన వేడుకలు సభలో ముఖ్యమంత్రి పైన పేర్కొన్న సంగతి చెప్పారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, ఇంతవరకు పంచిన భూములను పంపిణీ చేయడానికి వాటి అవసరం వున్న వ్యక్తులను నిర్ణయించడానికి తాలూకా స్థాయి సంఘాలు ఈ నెలాఖరుకు ఏర్పాటవుతాయని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తన ప్రసంగంలో భూదానోద్యమం ఎప్పుడూ కొనసాగేదేనని ఈ వేడుకలు సభలో అది ఆగిపోరాదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి తన సందేశంలో పంపిన సంగతి నిజమేనని అన్నారు. శాంతిని పునరుద్ధరించడానికి 25సంవత్సరాల క్రితం రెండంగాణాలా విరోధాలే భూదానోద్యమం ప్రారంభించారని ముఖ్యమంత్రి తెలియజేశారు. ఆ రోజులలో తెలంగాణాలోని పేదలు రక్తపాతంతో సాధించిన విప్లవమే ఆర్థికసమానతను సాధించడానికి ఏకైక రిక్షాగమని భావించారని అన్నారు.

పోలీసుల దౌర్జన్యం ద్వారా లేదా సురక్షితం దౌర్జన్యం ద్వారా ఆర్థిక సమానతను సాధించడం వంటి దేశంలో ఎవరూ సాధించలేరని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ సంగతి గ్రహించిన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి 20అంశాల కార్యక్రమాన్ని ప్రకటించారని, మన రాష్ట్రం ఆ కార్యక్రమాన్ని హృదయ పూర్వకంగా అమలు జరుపుచున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

హరిజనులకు భూములను పంచిపెట్టడానికి ప్రతి రాలూకాలో నియమించనున్న సంఘాలలో సర్వోదయ సంస్థలు ముఖ్యమైన పాత్రను నిర్వహించి సర్వోదయోద్యమం కార్యకర్తలను సత్యుగుగా చేర్చడానికి తాము సమకూర్చుతున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

గవర్నరు శ్రీ సుభాదియా పీఠోత్సవ ప్రసంగం చేస్తూ భూదానోద్యమం ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రాముఖ్యమయింది. కనుక ఈ రెండింటికీ నిస్వార్థ సంబంధం వుందని అన్నారు. హృదయ పరివర్తన పరిణామంగా భూములను ఇచ్చికోంగా ఇవ్వడమే భూదానోద్యమం అని ఆయన చెబుతూ, భూస్వాములనుంచి భూములను దున్నే వారికి పూర్వడంగా మాత్రమే భూదానోద్యమంగా భావించడం పొరపాటని స్పష్టం చేశారు.

ఆ సందర్భంలో, దేవంపల్లి నివాసి అయిన శ్రీ రామచంద్రారెడ్డి పున్న ఒక పాదయాత్ర బృందానికి గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుభాదియా సన్మానం చేశారు. భూదానోద్యమంలో మొదట భూమి నిరాకరించి ఇచ్చిన దాత శ్రీ రామచంద్రారెడ్డి.

రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి. వసంతరెడ్డి సభికులకు స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ మహేంద్రనాథ్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ. భూదానోద్యమ సంఘం అధ్యక్షుడు శ్రీ దారి ప్రభాకరీ ప్రసంగించారు.



"మ... అయిదేళ్లు అందటి కంటె ఇప్పుడు చాలా బలంగా వున్నాము" —ప్రధాని

"అయిదు సంవత్సరాల క్రిందటికంటె దేశం ఇప్పుడు పటిష్ఠంగా వుంది"

— ప్రధాని ఇందిరాగాంధి ఉవాచ

న్యూయార్క్, ఏప్రిల్ 19— కడచిన అయిదు సంవత్సరాల కంటె ఇప్పుడు దేశం పటిష్ఠంగా వున్నదని ప్రధాని శ్రీమతి గాంధి ఒక ఇంటర్వ్యూలో ప్రకటించారు.

ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూ నిన్న ప్రచురితమైంది.

దేశ ప్రస్తుత పరిస్థితి ఎలా వున్నదని ప్రశ్నించగా ప్రధాన మంత్రి అలా అన్నారు

"విదేశాలలో ఎప్పుడూ ఇండియాలో పేదరికం గురించి చర్చ జరుగుతుంది. నిజమే. మా దేశంలో పేదరికం వుంది. ఎక్కువే వుంది. కారణమేమంటే స్వాతంత్ర్యం సిద్ధించినప్పుడు మేము కనా కష్టమైన స్థితినుంచి అభివృద్ధి కృషి ప్రారంభించాము.

ఆహారోత్పత్తిని రెట్టింపు చేశాము. 6 కోట్ల టన్నుల నుంచి 11 కోట్ల 40 లక్షల టన్నులకు పెంచాము. ప్రపంచంలో ఎత్తయిన డాములను నిర్మించాము. అదేవిధంగా అయిదు కోట్ల 50 లక్షల ఎకరాల భూమిని సేద్యంలోకి తెచ్చాము. పరిశ్రమలనుకూడా వృద్ధి చేశాము" అని ఆమె వర్ణించారు

ఇండియాలో దెస్నాలజీ అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ ఆమె ఇలా అన్నారు.

"దారిద్ర్యం వెనుకబడినతనం నిర్మూలనకు వైన్సు కీలకమైనదిగా మా నాయకగారు భావించారని మీకు తెలుసు. జాతీయ స్థాయిలో పరిశోధనాగారాలు సాంకేతిక శిక్షణా కేంద్రాల స్థాపనకు అధికప్రాధాన్యం ఇస్తాము దేశాభివృద్ధికి అవసరమైన పరిశోధనా వ్యవస్థ, అంగీకరించాన్నాము.

"ఈ రెండు కూడా కడచిన ఏది సంవత్సరాలలో అధిక ప్రాధాన్యతను సంపాదించుకొన్న ఫలితంగా దేశ పటిష్ఠతను దోహదం చేసినాయి. అయితే వైన్సును మేము అభివృద్ధి రంగాలకు మాత్రమే ఉపయోగిస్తున్నాము. ఉపయోగించడానికి చెప్పడ లేదు."

అయితే క్షామం ఇండియా రక్షణ అవసరాలకు ఉపయోగించడం పేదరిక నిర్మూలనకు దోహదపడుతుందని ప్రశ్నించగా ప్రధాని ఇలా అన్నారు.

"మీరు దేశంలో ఎక్కడికైనా వెళ్ళి వచ్చు పోలీసు పరిపాలన యుక్తమైన వాతావరణం కన్పించదు. నిజానికి ఈ ఆత్యయిక పరిస్థితిలో పోలీసు బలాన్ని మేము ఉపయోగించలేదు. ప్రజలకు విశ్రాంతిగా వుంది. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు. వాటికిస్వస్తిచెప్పడంఅంటే ప్రజాస్వామ్యానికి స్వస్తి అన్నది మీ అభిప్రాయమైతే అది పొరపాటు సుమా"

ఇతర అంశాలపై ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ తాను అమెరికన్ విధానాలకు వ్యతిరేకి కాదని అన్నారు.

దేశ రాజకీయ దృక్పథంలో మౌలికమైన మార్పు లేదని ఆమె అన్నారు.

"లోపాలను సవరించాలని, రాజకీయ వ్యవస్థ సక్రమంగా పనిచేయాలని కోరుకుంటున్నాము. ముఖ్యంగా ఆర్థిక సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను అమలు పర్చడానికి గాను లోపాలను సవరించాలనుకొంటున్నాం" అని ఆమె అన్నారు.

ఆటికోరిన్‌లో వున్న సంయుక్త రంగం ఎరువుల పరిశ్రమలో మూరియా ఉత్పత్తి ఈ సంవత్సరం జనవరి నుంచి సగటున 110 శాతం వరకు కొనసాగుతున్నట్లు మద్రాసు వార్త.

మేదరమెట్ల టూరిస్టు బస్ ప్రమాదం: ఇద్దరి మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు ఏప్రిల్ 19— మేదరమెట్లలో జయసాని కాటన్ మిల్లు సమీపాన జరిగిన టూరిస్టు బస్సు ప్రమాదంలో నిర్వూర్ తాలూకా పిస్తుర్ గ్రామానికి చెందిన సాంబయ్య పార్వతి సంగం నరోజ అను 19 సంవత్సరాల యువతి. సరవల గ్రామానికి చెందిన పూర్ణ మొండయ్య అను 30 సంవత్సరాల యువకుడు మృతి చెందినట్లు తెలియవచ్చింది.

ఈ టూరిస్టు బస్సు 60 మంది ప్రయాణికులతో తిరుపతి నుంచి తిరిగి వస్తూ రోడ్డుపై ఎదురుగా నిలిపి వుంచిన లారీని ఢీకొన్నదని తెలుస్తున్నది.

ఈ ప్రమాదంలో 11మంది గాయపడగా వారిని చికిత్స నిమిత్తం ఒంగోలు ఆస్పత్రిలో చేర్చారు. గాయపడ్డ వారిలో సాంబయ్య, అతని రెండేళ్ళ పసిబిడ్డ వున్నారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా వున్నట్లు తెలుస్తున్నది.

అక్కడికి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. రాఘవరావు పర్యవేక్షణ కింద సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ టి. విహెచ్. వెంకటరెడ్డి కేసు రిజిస్టరు చేసి సంఘటన గురించి దర్యాప్తు జరుపుతున్నారు.

పాకిస్తాన్ సైన్యానికి ఆధునికాయుధాలు: భుట్టో పునరుద్ఘాటన

న్యూఢిల్లీ ఏప్రిల్ 19— పాకిస్తాన్ సాయుధ దళాలకు ఆధునికమైన ఆయుధాలు చేకూర్చాలనేది తన ప్రభుత్వపు దృఢ నిర్ణయమని ప్రధాని భుట్టో పునరుద్ఘాటించారు.

గత శనివారం కాబుల్‌లోని పాకిస్తాన్ సైనిక అకాడమీలో శిక్షణ పూర్తయి పట్టా పొందిన 1,500 మంది సైన్యానికి భుట్టో సందేశం పంపుతూ, సైన్యానికి ప్రోత్సాహం ఇచ్చారు.

పాకిస్తాన్ రక్షణావసరాల గురించి ప్రజలకు పూర్తిగా తెలుసునని, జాతీయ రక్షణను పటిష్ఠం చేయడానికి అవసరమైన అన్నిచర్యలను తీసుకుంటున్నదని ప్రెసిడెంట్ పజల్‌హక్ అన్నట్టు కూడా రేడియో పేర్కొంది.

ఇండియాలో ఉష్ణోగ్రత

విజయవాడ ఏప్రిల్ 19—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 111.00 డిగ్రీలు.

1976 ఏప్రిల్ 20 మంగళవారం	1976 ఏప్రిల్ 21 బుధవారం
శ్రీ వికారి నామ సంవత్సర చైత్ర బ॥ సప్తమీ: రా॥ 12-41 పూర్వాషాఢ: సా॥ 4-12-వర్జ్యం: రా॥ 12-26 నుంచి 2-05 వరకు	శ్రీ వికారి నామ సంవత్సర చైత్ర బ॥ అష్టమీ: రా॥ 12-59 ఉత్తరాషాఢ: సా॥ 4-54 వర్జ్యం: రా॥ 9-09 నుంచి 10-51 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

బాలల సాహిత్యం

మనకున్న బాలవాఙ్మయం రాజకుమారులు, రాజకుమార్తెలు, మాంత్రికులు, వారి ప్రేమలకు, సాహసాలకు, మాయలకు సంబంధించిన కథలు. వేదాలు, భారత, భాగవతాది పురాణాలనుంచి సేకరించి వ్రాసిన కథలు.

ఈనాటికీ బాలసాహిత్యం పేరుతో ఇవే ఎక్కువగా వెలువడుతున్నాయి. కేవలం ఉబుసుపోకకు చదువుకొనడానికి తప్ప మరి దేనికీ పనికిరాని ఇట్టి సాహిత్యమే ఎక్కువగా వస్తున్నది.

ఈ విధమైన సాహిత్యం అసలే రాకూడదని మా అభిప్రాయం కాదు. కాని, పిల్లల మనస్సులకు ఉల్లాసాన్ని చేకూర్చడానికి ఉద్దేశించిన సాహిత్యంతోపాటు, వారి మనస్సులకు వికాసాన్ని కలిగించగల రచనలు ఎందుకు రావడంలేదన్నదే మా బాధ.

ఇది వైజ్ఞానిక యుగం. ఈ యుగ ప్రభావం మన నిత్య జీవితంపై విశేషంగా పడుతున్నది. కాని, మన బాల వాఙ్మయాన్ని పరికిస్తే అసలు ఈ యుగంలో మనం నివసిస్తున్నామనే విషయమే పిల్లలకు తెలియకుండా జాగ్రత్త పడుతున్నామా అని పిస్తుంది.

ఈనాడు రైళ్ళు, బస్సులు, కార్లు, వైర్లెస్సు మొదలైన ప్రయాణ సాధనాలు లేనిదే రోజుగడవదు. టెలిఫోన్, టెలిగ్రాఫ్, రేడియో, సినిమా—ఇట్టి సాంకేతిక పరికరాలు లేనిదే పూట గడవదు. ఒకప్పటి పాశ్చాత్య సామ్రాజ్యాల స్థానంలో ఈనాడు ఎన్నో స్వతంత్ర దేశాలు అవతరించాయి. దేశాల మధ్య, జాతుల మధ్య సంబంధాలు పెరుగుతున్నాయి. ఈ సంబంధాల ప్రభావం మన నిత్యజీవితంపై పడుతున్నది. శాఖోపశాఖలుగా విస్తరించిన విజ్ఞానశాస్త్రాలు అపారవేగంతో పురోగమిస్తున్నాయి. మానవులు చంద్రమండలంలోనికి వెళ్ళి తిరిగివచ్చారు. దూరగ్రహాలను చేరడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ విధంగా, మనకళ్ళ ఎదుట ఎన్నెన్నో అపూర్వ సంఘటనలు జరిగిపోతున్నాయి. వీటిని గురించి తెలుసుకోవాలన్న కుతూహలం బహుశా ప్రతి బాలునికి, ప్రతి బాలికకు సహజంగా పుడుతుంది. ఈ కుతూహలాన్ని తీర్చగల ప్రాథమిక సాహిత్యం—బేసిక్ లిటరేచర్—మనకు ఏపాటిగా వున్నదని ప్రశ్న వేసుకుంటే, దాదాపుగా లేదనే చెప్పవచ్చునని సమాధానం వస్తుంది.

మన రచయితలు ఈ విధమైన సాహిత్యం కొలికిపోరు. ఇట్టి సాహిత్య సృష్టి శ్రమతోకూడినపని. బహుశా దీనివల్ల ఆదరం తక్కువ. దీనికి ప్రతిఫలంకూడా తక్కువ అని భయం కూడా వుండవచ్చు. ప్రచురణకర్తలు కూడా ఇట్టి సాహిత్యాన్ని ప్రచురించడానికి ముందుకురారు. వారికి కూడా బహుశా రచయితలకున్న భయాలవంటివే వుండవచ్చు. కనుకనే, మనకు బాలవాఙ్మయం అనగానే జానపద సాహిత్యాన్ని పోలినదే ఎక్కువగా వస్తున్నది.

రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ మొన్న మద్రాసులో ఒక సభలో ప్రసంగిస్తూ, బాలబాలికలను బాధ్యతాయుతులైన పౌరులుగా తీర్చిదిద్దగల సాహిత్యం ఎక్కువగా రావాలని, అట్టి సాహిత్య సృష్టికి రచయితలు కృషిచేయాలని విజ్ఞప్తిచేశారు. ఈ విజ్ఞప్తి సఫలం కావడానికి కేవలం రచయితల కృషి మాత్రమే చాలదు. లాభార్జనే ప్రధానమైన ప్రయివేట్ రంగంపై పూర్తిగా ఆధారపడికూడా ప్రయోజనంలేదు. ప్రభుత్వం కూడా తన వంతు బాధ్యతను నెరవేర్చాలి.

ఈ బాధ్యతను అకాడమీల ద్వారా నిర్వహించవచ్చు. ఇటీవల మన రాష్ట్రంలో బాలల అకాడమీని నెలకొల్పారు. బాలల మనోవికాసానికి దోహదం చేయగల సాహిత్యాన్ని విరివిగా, చౌకగా, ఆకర్షణీయంగా ప్రచురించి, అందచేయడానికి ఈ అకాడమీ ఎందుకు కృషి చేయరాదు? లేదా, ఇందుకోసం ఒక ప్రత్యేక సంస్థను ఎందుకు నెలకొల్పరాదు?

ఏమిటి, ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, ఎందుకు—వీటిని ప్రశ్నాపంచకంగా పేర్కొంటారు. తమ చుట్టూ వున్న ప్రపంచాన్ని చూస్తున్నప్పుడు ప్రతి బాలునిలో, బాలికలో సహజంగా ఉదయించే ప్రశ్నలివి. వీటికి సమాధానాలు చెప్పి బాల బాలికల కుతూహలాన్ని తీర్చగల సాహిత్యం మనకు సమృద్ధంగా రావాలి. కుతూహలాన్ని సకాలంలో, సక్రమంగా తీర్చకపోతే, అది అసలే అణగారిపోతుంది. ఇట్టి కుతూహలం లేని బాలబాలికలు బాధ్యతాయుతులైన పౌరులుగా వికసించలేరు.

సంగ్రహవార్తలు

"సాయుధ సమరమే రొడీషియాకు పరిష్కారం"

సాల్స్బరీ, ఏప్రిల్ 19— రొడీషియా సమస్యకు తీవ్రతరమైన సాయుధ సమరం ఒక్కటే పరిష్కార మార్గమని తాము అభిప్రాయపడుతున్నట్టు ఐక్యరాజ్య సమితి వలస నిర్మూలన ఉపసంఘం అధ్యక్షుడు శ్రీ సలీమ్ మొన్న రాత్రి పత్రికా విలేకరుల సమావేశంలో ప్రకటించారు.

న్యూయార్క్— భారతీయులకు మంత్రి శ్రీ మెహతా వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— భారత దేశీయ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ ఓమ్ మెహతా ఇక్కడ ఏర్పాటైన భారతీయుల సమావేశంలో ప్రసంగిస్తూ ఇండియాలోని ప్రభుత్వం తాను నిర్వహించుకున్న విధంగా నడిచి వుండకపోతే అరాజకం ప్రబలిపోయి ప్రజలు కనివిని ఎరుగని దుస్థితిలో పడిపోయేవారని స్పష్టం చేశారు.

పాకిస్తాన్ - యుగోస్లావియా సంయుక్త ఆర్థిక సంఘం

ఇస్లామాబాద్, ఏప్రిల్ 19 — పాకిస్తాన్, యుగోస్లావియాలు సంయుక్త ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి హార్దికంగా అంగీకరించినట్టు నిన్న ఇక్కడ విడుదలైన సంయుక్త ప్రకటనలో వెల్లడైంది.

హిందూమహాసముద్రంపై ఆస్ట్రేలియా, ఇండోనీసియా విభేదాలు

పెర్త్, ఏప్రిల్ 19—హిందూమహాసముద్రంలో అగ్రరాజ్యాల పాత్రపై ఆస్ట్రేలియా, ఇండోనీసియాలు ప్రస్తుతం విన్నమైన వైఖరులను అవలంబిస్తున్నట్టు విన్న ఫెడరల్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ జి. విట్లామ్ తెలియజేశారు.

ప్రయివేట్ విమానంలో ఇద్దరి నిర్బంధం

వెనీవెర్, (అమెరికా) ఏప్రిల్ 19— నిన్న రాత్రి స్టేఫ్‌వటన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఒక చిన్న ప్రయివేట్ విమానంలో ఒక వ్యక్తి ఇద్దరిని బందీలుగా పట్టుకున్నారు. తనను మెక్సికో తీసుకొని వెళ్ళడానికి విమానం ఇవ్వాలని ఆ వ్యక్తి కోరినట్టు ఫెడరల్ హూలియేషన్ సంస్థ వెల్లడించింది.

చెరకుతోటలకు వచ్చే మరికొన్ని తెగుళ్లకు విరుగుళ్లు

చెరకు పైరునకు చీడ పుడుగుల నుంచి కాక శీతీంద్రముల నుంచి కూడా తెగుళ్ళు వస్తున్నాయి. తెగుళ్ళు రాకుండా పైరును కాపాడినచో విపరీతమైన పంట నష్టం వస్తుంది. తెగుళ్ళ నివారణకు సరియైన విత్తనం ఎన్నిక చేసుకొనడం, విత్తనం శుద్ధి చేయడం చాలా ముఖ్యావసరం.

చెరకు పైరునకు సాధారణంగా వచ్చే శీతీంద్ర సంబంధమైన తెగుళ్ళను గురించి ఈక్రింద వివరిస్తున్నాము. రైతులు తగు శ్రద్ధ వహించి చెరకుపైరు నాటేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. పైరుకు తెగులు సోకితే తక్షణం తగు పస్య రక్షణ చర్యలు ఆదరించి పైరుకు నష్టం రాకుండా చూడాలి.

1. కాటుక "లేక" కొరడా తెగులు

ఈ తెగులు చెరకు పండించే ప్రాంతాలన్నింటిలోనూ కలదు. ఇది ఒక శీతీంద్రంవల్ల సంభవిస్తుంది. కార్పి తోటలకు ఈ తెగులు ఉధృతంగా వస్తుంది. తెగులు తగిలిన మొక్కల మొవ్వులు వల్లఱడి కొరడాలు మాదిరిగా మారుతాయి. తెగులు సోకిన దుబ్బులనుంచి ఐలంగా ఏపుగా పెరిగేగడలు రావు. రస నాణ్యత చాలా నాసిగా వుంటుంది.

నివారణకు తెగులులేని దుబ్బులనుంచి చెరకులు ఎంచి విత్తనపు ముచ్చెలు సేకరించాలి. తెగులు తగిలిన దుబ్బులను సమూలంగా త్రవ్వి తీసివేసి కార్పివేయాలి. తెగులు కనబడిన తోటల నుంచి కార్పితోటలు పెంచరాదు. విత్తనం చెరకు ముచ్చెలను 50 డిగ్రీల సెంటీగ్రేడు వేడిగల నీటిలో రెండు గంటలు వుంచి. తీసి చల్లార్చిన తరువాత నాటడం శ్రేష్ఠం. ఈ రోగం ఎక్కువగా కో.975 కో 419 రకాలలో కనబడుతుంది. కో 62176, కో 997 రకాలలో తక్కువ.

2. ఎర్రకుళ్ళు తెగులు (రెడ్‌రాట్)

తెగులు తగిలిన చెరకులో పై నుంచి నాలుగు లేక అయిదవ ఆకు చిగురునుంచి క్రమేణ ఎండడం ప్రారంభిస్తుంది. కొంతకాలం తరువాత మిగిలిన ఆకులు కూడా ఎండిపోతాయి. మొవ్వు నల్లపోతుంది. తెగులు తగిలిన చెరకు గడను నిలువుగా చీల్చి పరిశీలిస్తే మధ్య పొడవుగా కణజాలం ఎర్రబడి పోయి వుంటుంది. అప్పుడప్పుడు అడ్డుగా తెల్లని చారలుంటాయి. పుల్లనివాసన వస్తుంది. ఈ శీతీంద్రం చెరకు ఆకు నరి ఈనెల మీద కూడా చిన్న చిన్న శలలలో చేరుతుంది. నివారణ: తెగులు తగలని తోటల నుంచి మాత్రమే విత్తనాన్ని వాడాలి. తెగులు తగిలిన తోటల నుంచి వచ్చిన విత్తన చెరకులు పూర్తిగా కార్పి వేయాలి. కార్పి తోట పెంచకూడదు. తోటలో నీరు నిలువ వుండ కూడదు. తెగులు సోకిన దుబ్బులను వెంటనే త్రవ్వి తీసివేసి కాల్చివేయాలి. ఈ తెగులును తట్టుకొనగల రకాలు కో 62101, కో 69-A-37.

గడ్డి దుబ్బు తెగులు (గ్రాసీ షూట్)

ఈ తెగులు ఒక వైరస్‌వల్ల కలుగుతున్నది. తెగులు తగిలిన దుబ్బు నుంచి ఎక్కువ సరిమిలో (దుబ్బుకు సుమారు 200 వైగా) గడ్డి పిలకల రూపంలో చెరకు పిలకలు ఉద్భవిస్తాయి. గడలు సరిగా ఏర్పడవు. ఒకటి, రెండుగడలు ఏర్పడినప్పటికీ, సన్నగా వుండి కణుపులదగ్గర మొలకెత్తి వుంటాయి. ఆకులు సన్నబారి వుంటాయి. కార్పి తోట పెంచిన తెగులు ఉధృతం ఎక్కువ అవుతుంది.

నివారణ :— దుబ్బు తగిలిన దుబ్బులను చెరకు కనబడగానే త్రవ్వి కాల్చివేయాలి. విత్తనపు ముచ్చెలను 50 డిగ్రీల సెంటీగ్రేడు వేడిగల నీటిలో రెండు గంటలు వుంచి తీయాలి. తరువాత చల్లని నీటిలో వుంచాలి. ఇలా శుద్ధిచేసిన విత్తనం నాటడం శ్రేష్ఠం. కో 69-A-37 రకం ఈ తెగులును తట్టుకొనగలదు.

పసుపు మచ్చ తెగులు

ఈ తెగులు ముఖ్యంగా కోస్తా ప్రాంతపు జిల్లాలలో కనబడుతుంది. వానలు బాగాఎడి వాతావరణంలో ఎక్కువ తేమ చాలాకాలం వున్న సంవత్సరాలలో ఈ తెగులు ఉధృతం ఎక్కువవుతుంది. కో 527, కో 419 రకాలు ఈ తెగులుకు బాగా గురి అవుతుంది. ఆగస్టు నెలారంభానికి ఈ తెగులు కనబడి, అక్టోబర్-నవంబర్ మాసాలలో విస్తృతమై డిసెంబర్ నాటికి పొడి వాతావరణం రావడంతో తెగులు తగ్గు ముఖం పడుతుంది. తెగులు ఉధృతంగా వున్న రసంలో పంచదార పాలు తరుగు కనబడుతుంది.

నివారణ: తెగులు కనిపించిన వెంటనే "కాపర్ ఆక్సీక్లోరైడు" 0.5 శాతం మందును, అనగా 20 గ్రాముల పొడిని 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఎకరానికి 675 లీటర్ల మందునీరు అవసరం. తెగులు తగిలిన తోటల అంచులు పూర్తిగా తడిసేలా చేయాలి.

అనాసరుప్పు తెగులు (పైని అబిల్ డిసీజ్)

తేమ విస్తారంగావుండే జిగటి నేలలలోను, ముసుగు పాయదల సరిగాలేని నేలలలోను, చెరకు ముచ్చెలను నాటిన వెంటనే ఈ తెగులు వస్తుంది. ఈ తెగులు సోకిన ముచ్చెలనుంచి మొలక రాదు. మొలకెత్తినప్పటికీ ప్రమాదకరలోనే వచ్చిపోతుంది. పైరులో భాగాలు ఏర్పడి దిగుబడి తగ్గుతుంది. తెగులు వ్యాపించిన ముచ్చెలనుంచి అనాసపండు వంటి వాసన వెలువడుతుంది.

నివారణ:—ముచ్చెలు నాటడానికి ముందుగా అరిటాన్ "రెర" అగరాల్ 0.5 శాతం మందునీళ్ళలో మునిగి నాటాలి. అగరాల్ మూడు శాతం పొడి 250 గ్రాములు 50 లీటర్ల నీటిలో కలిపినాని, అరిటాన్ ఆరుశాతం పొడి 125 గ్రాములు 50 లీటర్ల నీటిలోకలిపి వాడాలి.

వడతెగులు (విల్టు డిసీజ్)

ఈ తెగులు తగిలిన చెరకు ఆకులు త్రవేసి ఎండి తరువాత చెరకు గడలుకూడా వడిలి వచ్చిపోతాయి. తెగులు తగిలిన గడలను నిలువుగా చీల్చి పరిశీలించితే మధ్యభాగం ఊదా లేక మురికి ఎరుపు రంగు కలిగి వుంటుంది. ఇది ఎర్రకుళ్ళు తెగులని భావించరాదు గడలలోపల తెగులు పుట్టిందని తెలియక చెరకుల నుంచి విత్తనం ముచ్చెలను తీసి వాడడం ద్వారా ఈ తెగులు వ్యాపిస్తుంది. గాలి ద్వారాను, నీటి ద్వారాను కూడా రోగబీజాలు వ్యాపిస్తాయి.

నివారణ : తెగులు తగిలిన తోటల నుంచి విత్తనం వాడరాదు. తెగులు సోకిన దుబ్బులను తీసి కార్పివేయాలి నీరు పైరుకు దగ్గరదగ్గరగా కట్టాలి.

సస్యరక్షణతో పాటు చెరకుపైరు తెగుళ్ళకు గురికాకుండా పెంచాలంటే నాటే విత్తనం మంచిదై వుండాలి. దీన్ని ముఖ్యంగా గమనించి తీరాలి. ఆరోగ్యవంతమైన విత్తనపు ముచ్చెలను శ్రద్ధ వహించి చేకూర్చుకొని నాటాలి. విత్తనపు శుద్ధి తప్పక చేసి నాటాలి. ప్రత్యేకంగా విత్తనం కోసం లేవని తోటలను ఆరోగ్యవంతంగా పెంచి విత్తనంగా వాడాలి.

—శ్రీ గోనా రామారావు

పాడి పంటలు

తమిళనాడులో నాన్‌ఫార్మల్ విద్యకు ప్రత్యేక విభాగం

—అంతర్జాతీయ నిపుణుని ప్రశంస

మద్రాసు, ఏప్రిల్ 19—నాన్ ఫార్మల్ విద్యకు ప్రత్యేకంగా డైరెక్టరేట్ ను ఏర్పాటు చేసినందుకు, వయోజన - నాన్ ఫార్మల్ విద్యా నిపుణుడు, కెనడాకు చెందిన డాక్టరు జె. రాబర్ట్‌కిడ్ తమిళనాడును అభినందించారు. ఇటువంటి డైరెక్టరేట్ బహుశా ప్రపంచంలోనే ఇదే ప్రథమమని ఆయన అన్నారు.

నాన్ ఫార్మల్ విద్యపై రాష్ట్ర విద్యా పరిశోధనమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోష్ఠికి డాక్టర్ కిడ్ ప్రారంభోత్సవం చేశారు.

నాన్ ఫార్మల్ విద్యావిధానాన్ని తీవ్రంగా చేపట్టిన కొద్ది ప్రాంతాలలో తమిళనాడు ఒకటని ఆయన అన్నారు.

నాన్ ఫార్మల్ విద్యను, విద్యా వ్యవస్థను ప్రజాస్వామ్యీకరణ చేయడానికి మహాత్మా గాంధి, స్వామి వివేకానంద తదితర ప్రముఖులు ఏ విధంగా మద్దతు ఇచ్చారో ఆయన వివరించారు.

అమెరికా, ఆఫ్రికా, పశ్చిమాసియా దేశాలు నాన్ ఫార్మల్ విద్యా విధానం ప్రాధాన్యతను గుర్తించాయని అన్నారు.

మత సామరస్యం కోసమే జాతీయమహాసభ పునరుద్ధరణ

—షేక్ అబ్దుల్లా వివరణ

జమ్ము, ఏప్రిల్ 19— జమ్ము—కాశ్మీర్‌లో మత సామరస్యాన్ని పెంపొందించడానికి జాతీయ మహాసభ పునరుద్ధరణ జరిగిందని, మరే ఇతర సంస్థతోను స్పర్థ కోసం జరగలేదని ముఖ్యమంత్రి అబ్దుల్లా నిన్న ఇక్కడ ప్రకటించారు.

మహాసభ కార్యకర్తల ప్రదర్శనను ఇక్కడ జరిగింది. ఆ ప్రదర్శనలో అబ్దుల్లా కాన్ఫరెన్స్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

నేషనల్ కాన్ఫరెన్స్ గతంలో ప్రజలకు చేసిన సేవలు, సాధించిన విజయాలు దృష్ట్యా ఇప్పుడు తిరిగి రంగంలోకి వచ్చినట్టు ఆయన ప్రకటించారు.

"అందరి పట్ల ప్రేమ"అన్న సూత్రాన్ని మేము సమస్తంగా పుచ్చాము. 1947 లో దేశవిభజనకు ముందు, తరువాత కూడా ప్రతి కాశ్మీర్ పౌరుడు మతోన్మాదులకు, చేస్పాటువాదులకు వ్యతిరేకంగా పోరాడాడు అపారమైన త్యాగాలు చేశా"రని ఆయన అన్నారు.

కాశ్మీరీలు దృఢచిత్తాన్ని గాంధీజి, నెహ్రూలాంటి సీనియర్ కాంగ్రెసు నాయకులు కొనియాడడమేగాక తమ దృఢచిత్తాన్ని ప్రకటించారనికూడా కాశ్మీర్ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

"1947 లో వెలిగిన కాంతిరేఖ నేడు నూతనజ్యోతి ప్రజలకు కాంతిని ప్రసరింపజేస్తూనే వుంటుంది" అని అన్నారు.

పదేళ్ళ సర్వీసు వున్న పి.డి.ఓ.లకు మొదటిగ్రేడ్ వేతనాలకై విజ్ఞప్తి

—రాష్ట్రసంఘ కార్యవర్గం తీర్మానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19— గ్రామాభివృద్ధిశాఖ అధికారులు (పి.డి.ఓలు) ఉద్యోగాలలో వృద్ధికి వచ్చే అవకాశాలు లేవు కాబట్టి పది సంవత్సరాలు ఆ ఉద్యోగాలలో పనిచేసిన వారందరికి ప్రథమశ్రేణి స్కేల్ వేతనాలు ఇవ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని రాష్ట్ర గ్రామాభివృద్ధి శాఖ అధికారుల సంఘం కార్యవర్గం నిర్ణయించింది.

ఆ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎమ్. అనంతరాములు మొన్న చేసిన ప్రకటనలో తమ రాష్ట్ర సంఘం కార్యవర్గం ఇక్కడ రెండు రోజులు సమావేశమయిందని సన్నకారు రైతుల అభివృద్ధి సంస్థలో ఫీల్డ్ అసిస్టంట్లుగా గ్రామాభివృద్ధి శాఖ అధికారులను నియమించే అవకాశాలు కల్పిస్తామని పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి శ్రీ వెంకటరామారెడ్డి ఇటీవల ప్రకటించిన సందర్భం హర్షం ప్రకటించిందని తెలియజేశారు.

రాష్ట్రంలోని అన్ని తరహాల ఉద్యోగులకు 15 శాతం సెలెక్షన్ గ్రేడ్ కోటా నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ సౌకర్యాన్ని గ్రామాభివృద్ధి శాఖ అధికారులకు మాత్రమే విస్తరింపచేయనందుకు కార్యవర్గం విచారం ప్రకటించింది

గ్రామాభివృద్ధి శాఖ అధికారులందరిని కలుసుకొని వారి అభిప్రాయాలను తెలుసుకొనడానికి, ముఖ్యంగా మహిళా ఉద్యోగుల సేవలను పంచాయతీశాఖ నుంచి మహిళా సంక్షేమశాఖకు బదిలీ చేసిన తరువాత వారి అనుభవాలను తెలుసుకొనడానికి జిల్లాలలో పర్యటించే నిమిత్తం అయిదుగురు సభ్యులతో ఒక సంఘాన్ని కార్యవర్గం నియమించింది. ఆ సంఘంలో సభ్యులు — రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ టి. ఎల్. బాబూరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎమ్. అనంతరాములు: మరి ముగ్గురు సభ్యులు.

పత్రి జనవాక్యం

పి. యు. సి. పరీక్షా పత్రాలలో అవకతవకలు

ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు చిట్టచివరిసారిగా నడిపిన ప్రీ యూనివర్శిటీ పరీక్ష పత్రాలను నిర్వహించిన పాత్యపుస్తకాల నుంచి ఎన్నికచేయలేదు.

ఇంగ్లీషు రెండవ పరీక్ష పత్రంలోని ప్రశ్నలను "టాలిస్‌మేన్" అనే ఉపపాఠ్య గ్రంథం నుంచి నిర్ణయించలేదు.

గణితం రెండవ పత్రంలో పది ప్రశ్నలకు అయిదు జవాబులు ప్రాయవలసి వుండగా నిర్ణయించిన "కాలిక్యులస్" అనే పాఠ్యాంశం నుంచి అయిదు ప్రశ్నలు, "ఎనలిటికల్ జామెట్రీ" లో ఉద్దేశించిన పాఠ్యాంశంనుంచి ఏడు, తొమ్మిదవ ప్రశ్నలను నిర్ణయించడం ద్వారా ఏడు ప్రశ్నలు పాఠ్యేతరాలై వున్నాయి.

రసాయనిక శాస్త్రంలో ఇచ్చిన తొమ్మిది ప్రశ్నలలో అయిదు జవాబులు ప్రాయవలసి వుండగా పార్టు "ఎ"లో రెండు, మూడవ ప్రశ్నలలోని "సి అండ్ ఇ" విభాగాలు, పార్టు "బి" లోని 4, 5, 7, 9 ప్రశ్నలు పాఠ్యేతరాలు.

పరీక్ష దుబుడుసును చల్లించే నాటికి కాని, పరీక్షను ప్రారంభించే నాటికికాని పరీక్ష విధానం మార్చినట్టు సూచిస్తూ ఎట్టి సమాచారాన్ని విశ్వవిద్యాలయం వారు విద్యార్థులకు తెలియచేయలేదు.

పరీక్షల ముగింపు తేదీనాటికి వ్యక్తిగతంగా విద్యార్థులకు "క్రొత్తవారు సూచనకు" "బ్యాలెన్స్ ఆఫ్ ఎగ్జామినేషన్‌కు ఫీ" 10రూపాయలు కట్టవలసినదిగా విశ్వవిద్యాలయం వారు తాఖీదులను పంపారేకాని కొత్త విధాన స్వరూప, స్వభావాలేమిటో వివరించలేదు.

ఈ పరీక్షలో ప్రీయూనివర్శిటి పరీక్ష విధానం అంటూ ఇక లేనే లేదు. విశ్వవిద్యాలయంవారు ఈ విషయంపై పరిశీలించి విద్యార్థుల ఉన్నత విద్యకు మరొక అవకాశాన్ని కలుగచేసేందుకు, ప్రస్తుతం జరిగిన ఈ అవకతవకలనుంచి వాల్యూషన్ విధానంలో రాయితీ కల్పించేందుకు నిర్ణయం తీసికోవలసిన కోరుచున్నాను.

త్రిపురనేని శివప్రసాదరావు,
ప్రదేశిందు, సేకెండ్సు అసోసియేషన్,
త్రిపురనేనినగర్, విజయవాడ-10.

మధిరబస్సుస్టాండు

మధిర (ఖమ్మం) 20 గ్రామాలకు కేంద్రం. ఇక్కడనుంచి విజయవాడ, ఖమ్మం, జగ్గయ్యపేట, అమ్మగూడెం, కొత్తగూడెం పట్టణాలకు సరాసరి ప్రతిరోజు 50 బస్సులవరకు ప్రయాణికులతో కిక్కిరిసి వస్తున్నవి. ఇక్కడనుంచి ప్రతిరోజు పది వేలమంది వరకు వచ్చిపోతుంటారు.

ఇక్కడ లోగడ ఏర్పాటుచేసిన బస్సు స్టాండు మధిర గ్రామానికి, మధిర ప్రాంతం ప్రయాణికులకు ఎంతో కూడలి స్థలిగా వున్నది. ఇప్పుడు ఈ బస్సు స్టాండును మార్చి గ్రామానికి ఎంతోదూరంగా ఏర్పాటు చేయడానికి తలపెట్టారు.

ఆ కొత్త ప్రాంతంలో బస్సు స్టాండును ఏర్పాటు చేస్తే ప్రయాణికులు దొంగలబెదిరతో పాటు అనేక రకాలయిన కష్టనష్టాలకు గురి కావలసి వస్తుంది.

ఉన్నవారికాకుండా వెంటనే పరిశీలించి బస్సుస్టాండును అక్కడనుంచి మార్చకుండా వుంచే ప్రయాణికులు కష్టనష్టాలకు, బాధలకు లోనుకాకుండ అంతేకాదు ఈ బస్సు స్టాండు ముఖ్యమైన ఆఫీసులకు కూడలిగా వున్నది దయచేసి ఈ బస్సు స్టాండును మార్చకుండా స్టాండులో కనీసావసరాలైన మంచినీరు, మరుగుదొడ్లు మొదలయిన వాటిని ఏర్పాటు చేయించ వలసి వదిగా కోరుతున్నాము.

పి. శ్రీనివాసరావు
అర్నలిస్టు మధిర, ఖమ్మం జిల్లా

మైలవరం - ఏలూరు బస్సు సర్వీసు

సుమారు 25 సంవత్సరాలనుంచి మైలవరం-ఏలూరు బస్సు సర్వీసు వున్నది. బస్‌హట్టును జాతీయం చేసిన తరువాత ఏలూరు డిపోవారు మైలవరం-ఏలూరు బస్ సర్వీసును నిర్వహించారు. కొద్ది కాలం నుంచి మైలవరం-ఏలూరు బస్సు సర్వీసును నూజివీడు డిపోవారు నిర్వహిస్తూ, ప్రస్తుతం మొత్తంగా మైలవరం-ఏలూరు బస్ సర్వీసును రద్దు చేశారు.

కొత్త కొత్త రూట్లలో ఆర్. టి. సి. వారు తమ సర్వీసులను విస్తరింపచేస్తూ, ప్రజలకు ప్రయాణ సౌకర్యాలను అధికం చేస్తుంటగా నూజివీడు డిపోవారి చర్య ప్రజలకు చాల నష్టకరంగ వుండడమే గాక విమర్శలకు గురవుతున్నది.

ఆర్.టి.సి. వారు పునరాలోచించి మైలవరం-ఏలూరు బస్ సర్వీసును పునరుద్ధరించవలసినదిగా కోరుచున్నాను.

బాలాజీ ఆదిశేషు,
మైలవరం, కృష్ణాజిల్లా

చిత్రసీమ

దాసరి దర్శకత్వంలో "మరో కురుక్షేత్రం"

సంచలన దర్శకుడు దాసరి నారాయణరావు దర్శకత్వంలో యువ నిర్మాత వట్టే రమేష్ "మరో కురుక్షేత్రం" చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం టైటిల్‌కు బట్టి వారాలేక చిత్రంగా చాలా అభిప్రాయం పడుతున్నారు కదూ? అయితే, మీ అభిప్రాయం తప్పే! ఈ మరో కురుక్షేత్రం పూర్తిగా సాంఘిక కథాగమనంగల చిత్రం.

మరో విశేషం ఏమిటంటే—ఈ చిత్రంలో అయిదుగురు కథానాయకులు, అయిదుగురు కథానాయికలు నటించటం: ప్రస్తుతం దాసరి నారాయణరావు, వట్టే రమేష్‌ల

శ్రీ దాసరి, యువ నిర్మాత శ్రీ రమేష్

కలయికలో రూపొందుతున్న సందలన చిత్రం "పాడవోయి భారతీయుడా" షూటింగ్ రెండవ షెడ్యూల్ ఈ నెల 17వ తేదీతో పూర్తయింది. జూన్ మాసాంతానికి ఈ చిత్ర నిర్మాణం పూర్తికాగానే జూలై నుంచి "మరో కురుక్షేత్రం"చిత్రం ప్రారంభంకాగలదని నిర్మాత చెప్పారు.

ఈనాటి యువతరం సమస్యలకు ప్రతిబింబంగా, హాస్యరస భరితమైన సన్నివేశాలతో నిర్మించే "మరో కురుక్షేత్రం" వర్తమానం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకర్షించగలదు.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

మద్యపాన దృశ్యాల నిషేధం, చిత్ర నిర్మాతల చిక్కులు

చలన చిత్రాలలో త్రాగుడుకు సంబంధించిన ఎలాంటి దృశ్యం వుండరాదని ఇటీవల కేంద్ర ప్రభుత్వం నిషేధించడం చిత్రసీమను ఒక కుదుపు కుదిపివేసినట్లయింది. ఇందువల్ల 66కు పైగా నిర్మాణంలోవున్న చిత్రాలు పూర్తి అయిన చిత్రాలకు నష్టం వస్తుంది. మరొక 25 చిత్రాలు పూర్తికానున్నాయి. ఇంకా అనేక చిత్రాలు నిర్మాణంలో వివిధ దశలలో వున్నాయి ఈ చిత్రాలన్నింటికీ ప్రభుత్వం ఉత్తరువువల్ల దెబ్బ తగులుతుంది.

ఇటీవల భారతీయ చిత్రాలలో హింస అసభ్యత, త్రాగుడు మొదలైన నవాటికి సంబంధించినన్నివేళాలను విస్తృతంగా ప్రదర్శిస్తున్నారనడంలో సందేహం లేదు. అందువల్లనే నిర్మాణంలో వున్న చిత్రాలన్నింటిలో కూడా త్రాగుడుకు సంబంధించిన ఏదో సన్నివేశం వున్నది.

ఈ ఉత్తరువువల్ల ముందుగా దెబ్బతిన్నది అమర్‌జీత్ నిర్మిస్తున్న "నవాబ్ బార్ నవాబ్". దాని పేరునే మార్చివేయవలసి వచ్చింది. ఇప్పుడు దాని పేరును "నవాబ్ బార్ షరాబ్" అని మార్చారు.

అలాగే దేవానంద్ "దేశ్ పర్‌దేశ్" చిత్రాన్ని పూర్తిగా లండన్‌లోనే నిర్మించాలని తలపెట్టారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తరువువల్ల ఇప్పుడు ఈ చిత్రం దెబ్బతింటుంది. అలాగే అమితాబ్ బచన్ నటిస్తున్న మరొక మూడు చిత్రాలపై కూడా ఈ ఉత్తరువు ప్రభావం పడుతుంది.

ఇటీవల చిత్రాలలో త్రాగుడు దృశ్యాలు పెరగడమే కాదు, త్రాగుడు సన్నివేశాలలో కొందరు నటులు బాగా నటించగలరని పేరు పొందారు కూడా. కెప్టెన్ ముఖర్జీ వున్నాడంటే హాస్యరసపూరితమైన త్రాగుడు సన్నివేశం ఆ చిత్రంలో వున్నదన్నమాటే. బాక్సాఫీసు చిత్రాలకు హింస, అసభ్య సన్నివేశాలతోపాటు త్రాగుడు దృశ్యాలు కూడా అవసరంగా పరిగణించడం జరుగుతున్నది. మన చిత్రాలలో హీరోకు ఏదైన ఆశాభంగం జరిగినా, అతడు విషాదయోగంలోపడినా, వెంటనే త్రాగుడు ప్రారంభిస్తార

భూవసతి కల్పన ద్వారా గ్రామీణ పునర్నిర్మాణం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అభిభాషణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— భూస్థితి లేని ప్రజలకు భూములు ఇచ్చినప్పుడు మాత్రమే దేశంలో గ్రామీణ పునర్నిర్మాణం పూర్తి కాగలదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

నే డిక్కడి జరుగబోయిన్న భూదానోద్యమ రజతోత్సవాల సందర్భంగా పంపిన సందేశంలో ప్రధాని పై విధంగా అన్నారు.

"శాంతి, అహింసల ద్వారా, స్వచ్ఛందంగా మనలో మనం భూముల పంపిణీ చేసికొన్నప్పుడు" గ్రామాలలో నిజమైన మార్పు రాగలదని గాంధీజీ విశ్వసించారని ప్రధాని అన్నారు.

20 సూత్రాల అర్థిక కార్యక్రమం ప్రజలలో ప్రత్యేకించి బలహీనవర్గాలలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించిందని, దీనిలో హామీ, "గ్రామాలలోమార్పులను తీసుకురావడానికై చేపట్టుకంటూ నూతనోత్సాహం జనింపజేసింది"అని ప్రధాని అన్నారు.

ఈ అవకాశాన్ని వినియోగించుకొని, "గ్రామీణ పునర్నిర్మాణానికై భూదానోద్యమం తదితర కార్యక్రమాలలో మనం వ్యక్తిగతంగా పరోగమించాలని" ప్రధాని అన్నారు.

పాదయాత్రా వారోత్సవాల సమాప్తి

ఈ నెల 12 నుంచి దేశ వ్యాప్తంగా జరిగిన పాదయాత్రావారోత్సవాలు నేడిక్కడ గాంధి స్మృతివద్ద సభతో సమాప్తమైనాయి.

భూదానోద్యమ రజతోత్సవాల సందర్భంగా, గ్రామీణ ప్రజలకు భూదాన సందేశాన్ని ప్రబోధించడానికై జరిగిన పాదయాత్రలలో రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి, ప్రధాని మొదలుగాగల జాతీయ నాయకుల కేంద్ర, రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు.

పన్నెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున భూదానోద్యమాన్ని ఆచార్య వినోబాభావే ప్రారంభించారు.

భూముల పంపిణీకి వినోబా విజ్ఞప్తి

వార్ధాగంజ్, ఏప్రిల్ 18— భూస్థితిలేని పేదలకు, పేద వ్యవసాయదారులకు మిగులు భూమి పంచడమే ఈ సంవత్సరం పంపిణీ చేయాలని ఆచార్య వినోబాభావే నే దిక్కడి అన్నారు.

భూదానోద్యమ రజతోత్సవాల సందర్భంగా, హైనార్ ఆశ్రమంలో జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ, దేవనాగరి లిపి ద్వారా దేశ సమైక్యత సంధేశాన్ని ప్రచారం చేయాలని, వివిధ భాషలను ఎప్పోలించాలని ఆయన ఉద్బోధించారు.



హైదరాబాద్‌లో జరిగిన అఖిలభారత మునిసిపల్ కార్పొరేషన్ల మహాసభలో కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుగారు, మునిసిపాలిటీల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడుగారు ఫొటోలో చూడవచ్చు --

డాక్టర్ వేషంలో వచ్చి రోగి బంగారం గొలుసు అపహరించిన యువతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18— మహిళా డాక్టర్‌వలె వేషం వేసుకుని ఏమీలు అస్పత్రికి వచ్చిన 22 నుంచి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల ఒక యువతి ఒక స్త్రీ రోగి నుంచి 16 సవరుల బంగారం గొలుసును తీసుకుపోయిన సంఘటన ఈ నెల 14 వ తేదీ మధ్యాహ్నం జరిగినట్లు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానం వల్ల తెలుస్తున్నది.

నెత్తిన్నోట్లు వేసుకున్న ఆ మహిళ నేటగా ఆస్పత్రిలోకి ప్రవేశించి, ఆస్పత్రిలోని గదులన్నీ బాగా పరిశీలించి పున్నవాని పలకరించి పుడిగా లేచి, ఒక రోగి వద్దకు వెళ్ళి "నా తల్లికు చూపాలి. దక్షసారి గొలుసు ఇవ్వమని" అడిగి తీసుకుని మాయమయిందట.

ఇటువంటి సంఘటనలే తెనాలి, గుంటూరులలో పున్న విద్యా సంస్థలలో జరిగినట్లు వర్తమానాలలో పేర్కొనడం జరిగింది.

తిరుమలబస్సు ప్రమాదంలో బాధితులకు సహాయం

అజిత్ సింగ్ ప్రకటన

హైదరాబాద్, ఏప్రిల్ 18 — నిన్న నాయంత్రం తిరుమల ఘాట్ రోడ్డుపై జరిగిన బస్ ప్రమాదం గురించి దర్యాప్తుకు ఉత్తర్వులు జారీచేసినట్లు ఆర్. టి. సి. జనరల్ మేనేజరు శ్రీ అజిత్ సింగ్ నేడు ఆంధ్రజ్యోతి పత్రికికి తెలియచేశారు.

తరువాత బలమైన గాయాలతో తిరుపతి అస్పత్రిలో ప్రమాద పరిస్థితిలో పున్నముగ్గురు ప్రయాణికులకు వైద్య చికిత్స జరిపించబడినది. వీరు వెంట ప్రయాణించిన సీనియర్ సర్జన్ డాక్టర్ రావును తిరుపతికి తీసికొని పోవడమైనట్లు ఆయన చెప్పారు.

ఆయన ఈ మధ్యాహ్నం విమానంలో తిరుపతికి వెళ్ళారు ప్రమాదంలో మృతి చెందినవారి కుటుంబాలకు విడివిడిగా వెయ్యి రూపాయలు బలమైన గాయాలు తగిలిన వారికి విడివిడిగా 500 రూపాయలు, స్వల్పగాయాలు తగిలినవారికి 300 రూపాయలు ఎక్స్‌గ్రేషియా కింద చెల్లిస్తున్నట్లు శ్రీ అజిత్ సింగ్ చెప్పారు.

ప్రత్యక్ష సాక్షి కథనం

తిరుపతి, ఏప్రిల్ 18—

నిన్న ఇక్కడి జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడిన హామర్లకోటకు చెందిన విజయలక్ష్మి నే దిక్కడి విలేకరులతో మాట్లాడుతూ, బస్సు రేడియేటర్ పగిలిపోయిందని. పడుగుతున్నదీరు చిమ్మడంలో తడుం ఏర్పడి ప్రమాదాలు గందరగోళం పడినంతో ఈప్రమాదం జరిగిందని తెలియ జేశారు.

తొమ్మిది మంది కుటుంబ సభ్యులతో కలసి విజయలక్ష్మి ఆ బస్సులో ప్రయాణం చేస్తున్నారు. ఆ బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు వున్నారని ఆమె తెలియజేశారు.

రేడియేటర్ ద్రవ్యాలు కాగానే క్రియపడు బస్సును ఆపి క్రిందకు దూకాడని. బస్సులో నుంచి దిగడానికి వెనుకసున్న తలుపువద్దకు భీతిచెందిన ప్రయాణికులందరు చేరటంతో, వెనుకభాగపు ఎక్కువై బస్సు వెనుకకు జరగడం ప్రారంభించిందని ఆమె తెలియజేశారు. కొద్ది సెకండ్లలోనే బస్సు వేగం పుంజుకొని వెనుకకు పోవడంతో బస్సులో నుంచి దుముకడానికి అవకాశం లేకపోయిందని. అయినా కొంత మంది బస్సు నుంచి క్రిందకు దూకారని ఆమె తెలియజేశారు.

కొద్ది సేపటికి తాము చెట్ల లోయలో వున్నామని, తమకు తీవ్రమైన గాయాలేమీ తగలలేదని ఆమె చెప్పారు.

ముఖ్యమంత్రి ప్రగాఢ సంతాపం

తిరుపతిలోయ లోయలో బస్ ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. మరణించిన వారి కుటుంబాలకు వెయ్యి రూపాయలు, బలమైన గాయాలు తగిలిన వారికి 500 రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వబడుతుందని ఆయన ప్రకటించారు.

కర్ణాటక రెవిన్యూ వ్యవహారాల మంత్రి శ్రీ డి. కే. నాయుడు నాయుడుపేట ప్రాంతంలో ఏప్రిల్ 18వ తేదీన పాదయాత్ర జరిపి, మరుసటిరోజులో చివరిచేసే వారికి సహకారం నిచ్చేసంస్థలాలను సందర్శించి వాస్తవ పరిస్థితి తెలుసుకున్నారు.

మందుల ఉత్పత్తిలో దేశీయ సంస్థలకు ప్రోత్సాహం

విదేశీ కంపెనీలపై ఆంక్షలకు యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 18— భారతీయ సంస్థల పట్ల ఎటువంటి వివక్షత చూపించకుండా, ప్రజలకు పాత్ర నిర్వహించడానికి వీలుగా ప్రభుత్వరంగం విస్తరణ, విదేశీమందుల కంపెనీల పెరుగుదలపై ఆంక్షలు మందుల పరిశ్రమ విషయంలో ప్రభుత్వ భవిష్యత్ విధానంలో కొన్ని ప్రధాన సూత్రాలుగా వుండబోతున్నాయి.

ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కొత్త విధానంలో, ఎక్కువ పెట్టుబడి, ఉన్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం అవసరమైన రంగాలకు విదేశీ మందుల సంస్థల భవిష్యత్ పెరుగుదలను పరిమితం చేయటం అన్న మరి కూడా అధికార వర్గాలు తెలియజేశాయి.

మందుల పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు యివ్వడానికి కూడా ప్రభుత్వం ఇష్టపడుతుంది.

మార్కెటుల పరిశ్రమలోని మూడు ప్రధాన రంగాలలో 80 శాతానికి మందులకు సంబంధించిన ఉత్పత్తి కార్యక్రమాన్ని రసాయనాలు, ఎరువుల మంత్రిత్వశాఖ రూపొందించింది.

అత్యవసర మందులు ప్రత్యేకించి యాంటిబయోటిక్స్ ఉత్పత్తినాత్మకమైనంత వరకు అభివృద్ధిచెయ్య అర్థిక వనరులు పరిమితికి లోబడి ప్రభుత్వ రంగానికి అప్పగిస్తారు.

ఇతర రంగాలలో, సాంకేతిక పరిజ్ఞానం అవసరమైన చోట, భారతీయ సంస్థలు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఆర్థిక వనరులను ఏర్పాటుచేయగల రంగాలలో, భారతీయ సంస్థలకు మాత్రమే ఉత్పత్తి కార్యక్రమం అప్పగించవచ్చు.

ఉన్నత స్థాయి సాంకేతిక పరిజ్ఞానం ప్రాతిపదిక గల ఎక్కువ పెట్టుబడి అవసరమైన మందులు, ప్రభుత్వ రంగం, ప్రయివేట్ రంగం గిరాకీ, అవసరాల మధ్య అంతరాన్ని తగ్గించలేకపోయిన రంగాలలో, విదేశీ కంపెనీలతోసహా ఉత్పత్తిదారులందరూ పాల్గొనడానికి అవకాశం వుండవచ్చు.

సైనికుల సంక్షేమానికి చర్యలు

30 న ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు

గాంగ్‌టక్, ఏప్రిల్ 18— సైనిక సిబ్బంది కుటుంబాల సంక్షేమానికి, మాజీ సైనికులు పునరావాసానికి వివిధ చర్యలను చర్చించే నిమిత్తం రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం ఈ నెల 30వ తేదీలో జరుగుతుంది.

రక్షణ మంత్రి శ్రీ జస్వీలాల్ నే దిక్కడి ఈ విషయం ప్రకటించారు.

సిక్కిమ్‌లోని అగ్రగామి ప్రాంతాలలోని సైనికుల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి హుదాంక్షలను ఆయన వారికి తెలిపారు.

కష్టభరిత ప్రాంతాలలో విధి నిర్వహణలో పున్న సైనికుల సంక్షేమం గురించి ప్రధాని స్వయంగా ఆసక్తి చూపుతున్నారని ఆయన అన్నారు. సాయుధ బలాల నిర్వహిత సర్వీసు మెడికల్ బలగం ప్రభుత్వం సైనికుల సర్వంగను ఆయన వివరించారు.

చైనాతో దౌత్యసంబంధాల ఏర్పాటు పట్ల హర్షం

చండీఘర్, ఏప్రిల్ 18—ఇండియా-చైనా దౌత్య సంబంధాలకు పునరుద్ధరణకు తీసుకొన్న నిర్ణయం పట్ల నేడిక్కడ జరిగిన రకరకాల, అర్థవిధుడులు, న్యాయవాదులు, ఉపాధ్యాయుల సమావేశంలో హర్షం వెలిబుచ్చారు. పూర్వపు రెండు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రిజ్‌భాన్ సభకు అధ్యక్షతవహించారు. చైనా అధ్యక్షుడు మావో ఆ ధ్యక్షుడు ఈ సభ ఏర్పాటు చేశారు.

ఈ చర్య అనివార్యమైనదని, ప్రపంచంలోని సంక్షేమానికి, శాంతికి దారితీస్తుందని సభ అభిప్రాయపడింది.

నల్లజర్ల సమితి మాజీ అధ్యక్షునికి సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 19-నల్లజర్ల పంచాయతీ సమితి మాజీ అధ్యక్షులు శ్రీ కంతమనేని శ్రీనివాసరావును సర్పంచ్ బంధి చరమను స్థానిక కాసిన సమ్మిళిత శ్రీ ఈరి ఆంజనేయులు చెమ్మ పల్లి జర్లలో సన్మానించారు. ఈ సభ ఇంకా జరగని కృషిని సమీక్షించుకోవడానికి, జరగవలసిన కృషిని గురించి చర్చించడానికి అని ఆయన అన్నారు. ఎనిమిది సంవత్సరాల సేవకు శ్రీ రావును అభినందించారు.

ఉపసమితి సభ్యులు శ్రీ ఆదిత్య, శ్రీ వి. సర్వజాలు అధ్యక్షత వహించారు. నల్లజర్ల సర్పంచ్ శ్రీ దుగ్గిన రామచంద్రరావు, పంగిడి సర్పంచ్ శ్రీ పాకూరి నాగాయణస్వామి, ఉప్పాకపాడు సర్పంచ్ శ్రీ కుంచిపల్లి గోపాలరావు, బి. పి. ఓ. శ్రీ జి. సీతారామరాజు ప్రభృతులు ప్రసంగించారు.

జగన్నాథపురంలోని 161 కుటుంబాలకు ఇళ్ళ స్థలాల పట్టాలను శ్రీ ఆంజనేయులు పంచిపెట్టారు. ఆఫీసులో శ్రీ శ్రీనివాసరావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

శ్రీ కె. వి. రమణరావు (రమణశ్రీ)కు "సూక్తి సుధాకర" బిరుదు ప్రదానంచేశారు.

ఏడవ తరగతి పరీక్షలో నూరుశాతం ఉత్తీర్ణులు

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 19 — నల్లజర్ల సమితిలోని తెలికిచర్ల గ్రామంలో పబ్లిక్ పరీక్షలు వ్రాసిన ఏడవ తరగతి విద్యార్థులు నూటికి నూరుశాతం స్థానికి పట్టు సమితి వి. డి. ఓ. శ్రీ జి. యస్. రాజు తెలియచేశారు.

పంచిపోటి పంపులు

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 19— మీడుల లోని పంచి నీటి పంపులు మే 2 నుంచి పనిచేస్తాయని స్థానిక మున్సిపల్ ప్రత్యేక అధికారి శ్రీ సి. సత్యనారాయణ సింగ్ చెప్పారు.

600 రూపాయలు విలువ చెల్లించిన వారి నుంచి నీటి పంపుల కనెక్షన్లకోసం దరఖాస్తులు వస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇనుపయుగంనాటి సమాధులు

మైసూరు గ్రామంలో బయల్పడిన పైపం

మైసూరు, ఏప్రిల్ 18— మైసూరు జిల్లాలోని చెరియాపట్నా తాలూకాకు చెందిన కొప్పా గ్రామం సమీపాన జరిపిన త్రవ్వకాలలో కొన్ని వేల సంవత్సరాలనాటి ఇనుప యుగపు సమాధులు బయల్పడ్డాయి. ఈ త్రవ్వకాలలో మైసూరు విశ్వవిద్యాలయం ప్రాచీన చరిత్ర, పురావస్తు శాఖ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పరిశోధనలలో ముఖ్య పాత్ర వహించిన డాక్టర్ ఎ. వి. నరసింహమూర్తి ఆ ప్రాంతంలో వేలాది సమాధులున్నాయని తెలియచేశారు. అవిపుడుకొట్టివేసి, మామిని సానుబడిలోకి తీసికొని భద్రపరుచుకు వచ్చి అయిదేళ్ళలో ఈ ప్రాచీన సమాధులలో ఒక్కటి బాధా నష్టం కాకుండా పుండోదోదని ఆయన అన్నారు.

పది సమాధులను త్రవ్వి పరిశీలించారు. వాటిలో పాలభాగం రెండు మొదలుకొని పదిమీటర్ల వ్యాసంగల గుండ్రాళ్ళతో నిర్మితమైవున్నాయి. లోపలి భాగపు చెక్కిన శిలువింద రత్నం, ఆభరణాలలో ఉపయోగించే అమూల్యరత్నాలు దరిపిరాయి. మరొకటి సమాధిలో నవీనపు రాతియుగానాటి గొడ్డలి బయల్పడింది. అస్థికలతోపాటు రత్నాలు, ఖడ్గాలు, పనరాళ్లు, ఈటెలు, ఉలులు, గొడ్డళ్ళవంటి ఇనుపవస్తువులు దొరికాయి.

చైనాలో నేటి ఘర్షణ మావో, టెంగ్‌ల వైరఫలితం

హాంకాంగ్, ఏప్రిల్ 18—చైనాలో ప్రస్తుతం జరుగుతున్న మితవాద వ్యతిరేక ఉద్యమం చైర్మన్ మావోకు, మాజీ ఉప ప్రధాని టెంగ్ సియావోపింగ్‌కు మధ్య గల ప్రత్యక్ష ఘర్షణ అని, పీకింగ్‌లోని సింగ్ హువా విశ్వవిద్యాలయానికి చెందిన కొందరు వ్యక్తుల చైర్మన్ మావోపై అసత్య ఆరోపణలతో గత సంవత్సరం ప్రారంభ జరిపిన "వెనుక టెంగ్ హస్తం వున్నదని ప్రస్తుతమంగా చైర్మన్ మావోకు తెలిపారని పీకింగ్ పత్రికల్లో మొదటి పేజీలో వెలువడిన సంపాదకీయం పేర్కొన్నది.

చైనాలో "ఆరోగ్యకరమైన శక్తులు" ఏదో స్థానంలోకుపోతున్నదని సోవియట్ రిపబ్లిక్‌లోకంటే కొంతకాలంముందు సంభవించాయి. అయితే, టెంగ్ హస్తం గురించి వివరించడం ఇదే మొదటి సారి. దాని తమ సంకోచాన్ని వ్యక్తం చేసే వ్యక్తి అయిన లేకపోయి పరిశీలకులు గురిలయినారు అని సంపాదకీయం పేర్కొన్నది.

టెంగ్ బహిరంగంగా దాడి జరుపబోతున్నట్టు సింగ్‌హువా విద్యార్థులు మావో ముందుగానే ఊహించారని అప్పటికే పేర్కొన్నది.

"సింగ్‌హువా సమస్య పరిష్కరించారు. రెండు సంవత్సరాల (విశ్లేషకుల, రిపోర్టర్లు) మధ్య ప్రస్తుతం జరుగుతున్న ప్రస్తుత పోరాటాన్ని అది ప్రకటిస్తున్నది" అని మావో చెప్పినట్లు ఆ పత్రిక ఉదహరించింది.

హరిజనులకు లక్ష రిక్షాలు

రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం

విశాఖపట్నం, ఏప్రిల్ 18— రాష్ట్రంలోని హరిజనులకు, వారి అర్థిక పరిస్థితి మెరుగుపరచడానికి, ఉపాధికల్పించు లక్ష రిక్షాలు సమకూర్చడానికి కోటి రూపాయలు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

ఇక్కడిక్కడ సుమారు 60 కిలోమీటర్ల దూరంలో పున్న మెరుగులో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ రాష్ట్ర హరిజన సంక్షేమ శాఖామంత్రి శ్రీ కొట్టం శ్రీరాములు మూర్తి ఆ విషయం చెప్పారు. హరిజన సమస్యల పరిశోధన సంస్థ ఏర్పాటు చేసే విషయం కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు ఆయన చెప్పారు. హరిజనుల ఉద్ధరణ కొరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఆ పరిశోధన సంస్థ సమీక్షిస్తుందని మంత్రి చెప్పారు.

హరిజనుల కోసం ఉద్దేశించిన కార్యక్రమాలు అమలును త్వరితం చేయడానికి తీసుకోవలసిన చర్యలను కూడా ఆ సంస్థ సూచిస్తుందని, అందువల్ల ఆ కార్యక్రమాల భూర్తి ప్రయోజనాన్ని పొందడానికి వీలుకలుగుతుందని శ్రీ కొట్టం వివరించారు.

పిల్లల సృజనాత్మక శక్తుల అభివృద్ధికి తగిన గ్రంథాలు

—రచయితలకు రాష్ట్రపతి ఉద్బోధ

మద్రాసు, ఏప్రిల్ 18— భారతదేశం పొడుగునా తీర్చిదిద్దే విధంగా పిల్లల పుస్తకాలు వుండాలిగాని, సంకుచిత తత్వపరులుగా చేయకూడదని రాష్ట్రపతి వి.వి.గిరి అభిప్రాయపడ్డారు. ఈ త్రవ్వకాలలో మైసూరు విశ్వవిద్యాలయం ప్రాచీన చరిత్ర, పురావస్తు శాఖ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పరిశోధనలలో ముఖ్య పాత్ర వహించిన డాక్టర్ ఎ. వి. నరసింహమూర్తి ఆ ప్రాంతంలో వేలాది సమాధులున్నాయని తెలియచేశారు. అవిపుడుకొట్టివేసి, మామిని సానుబడిలోకి తీసికొని భద్రపరుచుకు వచ్చి అయిదేళ్ళలో ఈ ప్రాచీన సమాధులలో ఒక్కటి బాధా నష్టం కాకుండా పుండోదోదని ఆయన అన్నారు.

పది సమాధులను త్రవ్వి పరిశీలించారు. వాటిలో పాలభాగం రెండు మొదలుకొని పదిమీటర్ల వ్యాసంగల గుండ్రాళ్ళతో నిర్మితమైవున్నాయి. లోపలి భాగపు చెక్కిన శిలువింద రత్నం, ఆభరణాలలో ఉపయోగించే అమూల్యరత్నాలు దరిపిరాయి. మరొకటి సమాధిలో నవీనపు రాతియుగానాటి గొడ్డలి బయల్పడింది. అస్థికలతోపాటు రత్నాలు, ఖడ్గాలు, పనరాళ్లు, ఈటెలు, ఉలులు, గొడ్డళ్ళవంటి ఇనుపవస్తువులు దొరికాయి.

పిల్లలు దేశానికి సంపదవంటి వారని, ప్రస్తుత అభివృద్ధి దశలో వారిని అభివృద్ధి చేయడానికి ఏమిచేసినా హర్షదాయకమైనదని రాష్ట్రపతి అన్నారు.

పిల్లలలోని సృజనాత్మక శక్తులను వెలుగులోకి తీసుకురావడానికి దోహదపడే గ్రంథాలు ప్రానేవారు. దేశానికి సేవ చేస్తున్నప్పేనని ఆయన అన్నారు.

దేశ వ్యాప్తంగా పిల్లల పుస్తకాలను ప్రాంతీయ భాషలలో తీసుకురావడానికి కృషి జేయాలన్నదానిలో ఆయన పరిశీలించారు. అయితే, అటువంటి గ్రంథాల ద్వారా పిల్లల మనస్సులలో సంకుచిత భావాలు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్రపతి అన్నారు.

మతం పూర్తిగా వ్యక్తికి సంబంధించినదని, కాని సాంఘిక, అర్థిక, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించినంత వరకు విషయం చెప్పారు.

దేశం నుంచి తమ అభ్యర్థనను, విషయాన్ని గురించి మాత్రమే ప్రతి వ్యక్తి ఆలోచించాలని శ్రీ అహ్మద్ చెప్పారు.

పాఠశాలలలోను, కళాశాలలలోను, బోధించే చరిత్ర భారతదేశపు వాస్తవ చరిత్ర కాదని, దేశ వాస్తవ చరిత్రను ప్రతిబింబించే విధంగా రచయితలు సాహిత్యాన్ని, గ్రంథాలను, ఉత్పత్తి చేయాలని ఆయన చెప్పారు.

తొలుత సంఘ మాజీ అధ్యక్షులను, ప్రధాన కార్యదర్శులను రాష్ట్రపతి పీఠాలను సందర్శించారు. సంఘ వ్యవస్థాపకుడు, ప్రస్తుత అధ్యక్షుడు శ్రీ వల్లియప్పకు శ్రీ అహ్మద్ శాలువా బహూకరించారు.

మద్రాసు-మామల్లపురం బీచ్

మామల్లపురం, ఏప్రిల్ 18— 65 కిలోమీటర్ల పొడవుగల మద్రాసు-మామల్లపురం బీచ్‌లోని ప్రతి అంగుళాన్ని యాత్రా కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అంతవల్ల, సంవత్సరం పొడవునా యాత్రికులను ఆకర్షించడానికి వీలుకలుగుతుందని రాష్ట్రపతి అన్నారు. విదేశీయాత్రికులకు తగిన సౌకర్యాలనుకూడా కల్పించాలన్నారు.

మామల్లపురం సమీపంలో తమిళనాడు టూరిజం అభివృద్ధి సంస్థ ఏర్పాటుచేసిన సముద్రతీరంలో విశ్రాంతి కేంద్రాలను ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రపతి ఈ విషయం చెప్పారు.

మద్రాసులో వీడ్కోలు

మద్రాసు, ఏప్రిల్ 18— తమిళనాడులో నాలుగు రోజుల పర్యటన అనంతరం రాష్ట్రపతి వి.వి.గిరి ఆలీ అహ్మద్ బేగం అమీదా అహ్మద్‌లో కలసి ప్రత్యేక ఐ. ఎ. ఎస్. విమానంలో నేటి సాయంత్రం ఇక్కడి నుంచి రిపబ్లిక్ దేశానికి వెళ్ళారు.

విమానాశ్రయంలో తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా, ఆయన సతీమణి శ్రీమతి మదనజీత్ షా ప్రభృతులు రాష్ట్రపతికి వీడ్కోలు చెప్పారు.

ఋణాల మంజూరులో శ్రీ రత్నసభాపతి కృషి

ఉని సభలో ప్రశంస

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఉని, ఏప్రిల్ 18—ఇటీవల ఉని వ్యవసాయాభివృద్ధి బ్యాంకు ఆవరణంలో జరిగిన సభలో ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ వ్యవసాయాభివృద్ధి బ్యాంకు సర్వీస్ ఇన్‌చార్జి శ్రీ బండారు రత్నసభాపతి మాట్లాడుతూ వ్యవసాయాభివృద్ధి బ్యాంకులద్వారా మారు సంవత్సరాల క్రితం 10.5 కోట్ల ఋణాలివ్వగా 1975— 76 లో 27.3 కోట్లు ఇవ్వగలిగామని తెలిపారు.

ఋణాలు మంజూరు విషయాలలో అనేక ఇబ్బందులను తీర్చి, పరిష్కారం చేసి మారు వారాలలోఋణాలుమంజూరు అయ్యేటట్లు చేయడంలో శ్రీ రత్నసభాపతి తీవ్ర కృషిచేశారని సహకారశాఖ శ్రీ రాజా బల్లి కొనాయి తెలిపారు.

అన్నవరం సమితి మాజీ అధ్యక్షులు శ్రీ టి. వి. జగన్నాథరావు వినతి పత్రాన్ని సమర్పించారు. శ్రీరాజా సభాధ్యక్షులు ఉపన్యసించారు.

ప్రధాని ఆర్థిక కార్యక్రమంవల్ల పేదవర్గాలలో కొత్త ఆశలు

వాదయాత్రలలో శ్రీ రాజేశ్వరరావు వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 18— ప్రధాని శ్రీమతి గాంధి తమ అభివృద్ధి కోసం ప్రారంభించిన 20 అంశాల అర్థిక కార్యక్రమం పేద వర్గాలలో ప్రత్యేకించి పునరాశలు కార్యరూపంలో పైకివస్తుందని, జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నేడు చెప్పారు.

ఇక్కడిక్కడ సుమారు 90 కిలో మీటర్ల దూరంలో పున్న కొండపల్లిలో వి రెడ్డి రావు మాట్లాడుతూ శ్రీ రావు ఈ విషయం చెప్పారు. నేటి దేశం అర్థిక పాదయాత్ర చేయడానికి ఆయన సంసిద్ధం అయినట్లు వివరించారు. 20 అంశాల కార్యక్రమం అమలు గ్రామాలలో దాన్నుంచి పరిస్థితి అధ్యయనం చేయడం వారి సమస్యలను గ్రామ ప్రజల నుంచి మహిళల తీసుకోవడం, ఆ సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు చేపట్టడం అనేవి ఆ పాదయాత్ర ఉద్దేశాలని ఆయన వివరించారు.

ఇంతకు ముందు కాకి సుందరరావు పట్టణాలలో జరిపిన సన్నాహక సంప్రదింపులలో 20 అంశాల అర్థిక కార్యక్రమం పేద ప్రజలలో ఆశలు రేకెత్తించిన్నట్టు వ్యక్తమైనదని ఆయన చెప్పారు. అయితే, ఈ కార్యక్రమంలో 25 అంశం మాత్రం అమలు జరుగుతున్నట్టు తమ పాదయాత్రలో చెప్పినట్టు శ్రీ రావు చెప్పారు.

ఆహారధాన్యాలు గిడ్డంగులు పరిశ్రమ యింపాలని, పంపిణీ వ్యవస్థ ప్రభుత్వం తీసుకోవాలని కర్యూలు జిల్లా పార్టీ చేసే ప్రచారం తమ ప్రయోజనాలకు వ్యతిరేకమైనదని యింతవరకు రాష్ట్రపతి రైతులు యిప్పటికి పరిష్కరించకపోవటం, పురోగామి ప్రాంతాలకు పరిష్కరించకపోవటం. అలాగే సమస్యల పరిష్కారానికి ఎదురుచూస్తారు. రిమ్మానిస్టు పార్టీ చెప్పినది సరియైనదని గుర్తించాలని శ్రీ రావు చెప్పారు.

పాఠశాల వార్షికోత్సవం

పరిసాపురం, ఏప్రిల్ 19— పశ్చిమ గోదావరి జిల్లా పరిసాపురంలో శ్రీలక్ష్మీతత్వ పాఠశాల 194 వ వార్షికోత్సవం ఇటీవల కార్యదర్శి శ్రీ గాంధీ సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగినది. శ్రీ ఎం. వి. ఆర్. కాపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. హెడ్‌మాస్టరు శ్రీ వి. ఎస్. పరిసీంజోలాను వార్షిక నివేదికను సమర్పించారు. పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీ పి. సాయిను బహుమతి ప్రదానం కావించారు.

కులరహిత సమాజం నిర్మాణం: మంత్రి శ్రీ బసిరెడ్డి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 18— ఆంధ్రప్రదేశ్ హరిజన మహాసభ సంవత్సరంగా అంబేద్కర్ నగర్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో ఏర్పాటయిన ఎగ్జిబిషన్ ముగింపు సభలో, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి మాట్లాడుతూ, త్వరగా మారుతున్నకాలంలోకులరహితసమాజాన్నిరూపొందించవలసిన అవసరమున్నదని ఉద్బోధించారు. ఆయన తన ప్రసంగం కొనసాగిస్తూ, తెలివితేటలు ఏ ఎక్కువ సొమ్ముకాదని ఇతరులకు పున్నదాన్ని తెలివితేటలు హరిజనులు కూడా కలవని రుజువయింది. అవకాశాలు లభిస్తే వారు అన్ని రంగాలలో పనిచేయగలరని వివరించారు.

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 85వ జన్మదినోత్సవం సందర్భంగా లండన్ జీవిత చరిత్రను మంత్రి శ్రీ బసిరెడ్డి చెబుతూ సమాజంలోని అర్థిక సామాజిక అసమానతలను తొలగించి, సామాజిక, అర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించడానికి, ప్రతి వ్యక్తి అవిరళ కృషి చేయడమవసరమని ఉద్బోధించారు. అస్పృశ్యత, కుల వివక్ష అనేవి పాటించరాదని పైచదువులు చదువుకోవాలని మంత్రి చెప్పారు.— దుర్బల వర్గాల సముద్ధరణకు ప్రాధాన్యం చేసిన సౌకర్యాలను అధిక ప్రయోజనం కలిగేటట్టుగా ఉపయోగించుకొనవలసిందిగా కూడా మంత్రి శ్రీ బసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ యుసుస్వామి ప్రసంగం

పర్యాటక పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి. యుసుస్వామి సభకు అధ్యక్షతవహిస్తూ, దేశం అంతటిలో మొదటిదయిన రాష్ట్ర స్థాయి హరిజన మహాసభను జయప్రదంగా నిర్వహించినందుకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుగారు, హరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొట్టం శ్రీరాములుగారు అభినందించారు. హరిజనులకు సమాజంలో సమానత్వం కలిగించడానికి వీలుగా అ మహాసభ సంవత్సరంగా జరిగిన సమస్యలో చేసిన త

వ్యవసాయ కార్మికుల వేతనాల చట్టం అమలు

ఉత్సాహంతో కృషిచేసిన ఉద్యోగులకు పారితోషికం ఇవ్వగలమని మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19— వ్యవసాయ కార్మికుల కనీసవేతనాలను అమలు పర్చడంలో ఉత్సాహం చూపే అధికారులకు ప్రతిభలాన్ని ముట్టచెప్పడం జరుగుతుందని ఈ విషయంలో నిర్లక్ష్య వైఖరిని అవలంబించే వారిపై తప్పక చర్యలు జరుగుతుందని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య నిన్న ప్రకటించారు.

పరిశ్రమల చట్టం నిబంధనలను అమలు జరిపే తీరు తెన్నులను పరిశీలించడానికై తాను పరిశ్రమలను సందర్శిస్తానని కూడా మంత్రి వెల్లడించారు.

మంత్రి శ్రీ అంజయ్య ఒక ప్రకటన చేస్తూ, "వివిధ ఉపాధి కల్పనా కేంద్రాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస వేతనాలను అమలుపర్చడం లేదంటూ ట్రేడ్ యూనియన్ల నుంచి, ఇంకా ఇతర సాంఘిక సంస్థలనుంచి అనేక ఫిర్యాదులు వస్తున్నాయి. కనీసవేతనాలను అమలు జరపడానికి తగిన యంత్రాంగం లేదని, అందువల్ల ప్రభుత్వం తలపెట్టిన కృషిపట్ల కార్మికులకు లాభాలు చేకూరడంలేదని ఫిర్యాదులో చేర్కొన్నారు.

చేనేత కార్మికులకు, ఇతర దుకాణాలలో పనిచేసేవారు, గీత పనివారు, ప్రత్యేకించి వ్యవసాయ కార్మికులకు యజమానులు కనీస వేతనాలను అమలు జరపడంలేదని కూడా ఫిర్యాదులో ప్రస్తావించారని, ఈవిషయాన్ని ప్రభుత్వం చాలా శీఘ్రగతిగా భావిస్తున్నదని మంత్రి తన ప్రకటనలో చేర్కొన్నారు.

ఆయన తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నారు. కార్మికులకోసం, సమాజంలోని బలహీనవర్గాల ప్రయోజనాలను పరిరక్షించడానికై ప్రభుత్వం ఇరవైఅంశాల ఆర్థికకార్యక్రమం విస్తృతస్థాయిలో ఏర్పడినదని నా ఉద్దేశం. వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను సవరించడం ఈ ఆర్థిక కార్యక్రమ ముఖ్యోద్దేశం. స్వతంత్రపనుల దార్శనికి వ్యవసాయ కార్మికులు బలిఅయ్యారని ప్రధాని స్పష్టంచేశారు. అందువల్ల వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలను అమలుపరచడం ప్రభుత్వ ప్రాథమిక విధి. కాపు మన రాష్ట్రంలో ఇందుకు సంబంధించిన అధికారులకు ఈ కనీస వేతనాలను అమలుజరపడం పరమంత్ర కష్టమైన పనికాదు" అని శ్రీ అంజయ్య పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—ఇంటర్‌నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులతో ప్రధానకేంద్రం కలిగిన ఒక పారిశ్రామికసంస్థ ఆదివారం ఇక్కడ ప్రారంభమైంది. ఈ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రీయ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొంటూ సమితి గ్రామస్థాయి యువజన కాంగ్రెసు సంఘాల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని వెల్లడించారు.

సర్వశ్రీ సన్నాల వేణుగోపాలరావు, నాయుడు నాగేశ్వరరావు, వడ్డి రంగారావు, వేమూరి నారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

ఫుటపుంజిలో రాష్ట్ర సంఘం ప్రెసిడెంటు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు తీవ్ర క్షతగ్రస్థుడై ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులును, కార్యవర్గ శ్రీచిలుకూరి వీరాస్వామిని సన్మానించారు.

సర్వశ్రీ గొడ్డెటాటి బ్రహ్మయ్య, పి. వి. సందినరావు, సన్నాల వేణుగోపాలరావు, పిన్నంటి పరమేశ్వరరావు, వడ్డి రంగారావు, జనార్దనరావు, పాపిరెడ్డి ప్రసంగించారు. శ్రీ పుష్పాల వెంకటనాగేంద్రరావు వందన సమర్పణం చేశారు.

కార్యవర్గం గౌరవార్థం శ్రీ తాయన జనపేశ్వరరావు విందు చేశారు.

పిరోజ్‌గాంధి మెమోరియల్ వక్తృత్వ విద్యాపీఠాన్ని శ్రీ బ్రహ్మయ్య ప్రారంభించారు.

వచ్చేనెల 15 వ తేదీ నాటికి జిల్లారాష్ట్ర స్థాయిలో యువజన కాంగ్రెసు సంఘం ఏర్పాటుకు కార్యవర్గం తీర్మానించింది.

విజయవాడలో ప్రభుత్వ ముద్రణాలయం

ముత్యాలంపాడులో రెండు ఎకరాల స్థలం కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 19— విజయవాడలో నెలకొల్పాలని సంకల్పించిన ప్రభుత్వ ముద్రణాలయానికి ముత్యాలంపాడులో రెండు ఎకరాల స్థలం కేటాయించి అప్పగించడం జరిగిందని న్యాయశాఖ, ప్రభుత్వ ప్రింటింగ్ ప్రెస్ శాఖ మంత్రి శ్రీ అనీబీషా నిన్న ఇక్కడ విలేకరులకు చెప్పారు. ఈ ప్రెస్ ఏర్పాటుకు ఖర్చుకాగల కోటి లక్షల రూపాయలకు ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో వున్నవని ఆయన తెలిపారు.

విజయవాడ సబ్ కోర్టులకు భవనాల నిర్మాణం ప్రారంభమైంది. మొదటి అంతస్తు ఈ ఆర్థిక సంవత్సరానికి పూర్తి అవుతుందని ఆయన చెప్పారు. ఈ భవనాలకు మొత్తం 11 లక్షలు వ్యయం అవుతుంది.

యువజన కాంగ్రెసు నాయకులకు బందరులో సన్మానం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఏప్రిల్ 19—"రాజకీయ పదవులలోవున్న వృద్ధులు యువతరాన్ని రంగంలోకి తెచ్చి సుశిక్షణలో సంసిద్ధం చేయడం అవసరం" అనిపృథ్వీకాంగ్రెసువారి, కానప మండలి మాజీ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఇటీవల ఇక్కడ కృష్ణా జిల్లా యువజన కాంగ్రెసు కార్యవర్గం ప్రభుత్వ సమావేశాన్ని ప్రారంభిస్తూ పేర్కొంటారు.

జిల్లా కాంగ్రెసు భవనంలో జిల్లా యువజన కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ చూలెంపాటి సీతారామాంజనేయులు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రీయ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొంటూ సమితి గ్రామస్థాయి యువజన కాంగ్రెసు సంఘాల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని వెల్లడించారు.

సర్వశ్రీ సన్నాల వేణుగోపాలరావు, నాయుడు నాగేశ్వరరావు, వడ్డి రంగారావు, వేమూరి నారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

ఉల్లా కాంగ్రెసు భవనంలో జిల్లా యువజన కాంగ్రెసు ప్రెసిడెంటు శ్రీ చూలెంపాటి సీతారామాంజనేయులు అధ్యక్షత జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రీయ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు ముఖ్య అతిథిగా పాల్గొంటూ సమితి గ్రామస్థాయి యువజన కాంగ్రెసు సంఘాల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని వెల్లడించారు.

సర్వశ్రీ సన్నాల వేణుగోపాలరావు, నాయుడు నాగేశ్వరరావు, వడ్డి రంగారావు, వేమూరి నారాయణమూర్తి ప్రభృతులు ప్రసంగించారు.

ఫుటపుంజిలో రాష్ట్ర సంఘం ప్రెసిడెంటు శ్రీ కొమ్మినేని శేషగిరిరావు తీవ్ర క్షతగ్రస్థుడై ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎం. ఎస్. ఆర్. ఆంజనేయులును, కార్యవర్గ శ్రీచిలుకూరి వీరాస్వామిని సన్మానించారు.

సర్వశ్రీ గొడ్డెటాటి బ్రహ్మయ్య, పి. వి. సందినరావు, సన్నాల వేణుగోపాలరావు, పిన్నంటి పరమేశ్వరరావు, వడ్డి రంగారావు, జనార్దనరావు, పాపిరెడ్డి ప్రసంగించారు. శ్రీ పుష్పాల వెంకటనాగేంద్రరావు వందన సమర్పణం చేశారు.

కార్యవర్గం గౌరవార్థం శ్రీ తాయన జనపేశ్వరరావు విందు చేశారు.

పిరోజ్‌గాంధి మెమోరియల్ వక్తృత్వ విద్యాపీఠాన్ని శ్రీ బ్రహ్మయ్య ప్రారంభించారు.

వచ్చేనెల 15 వ తేదీ నాటికి జిల్లారాష్ట్ర స్థాయిలో యువజన కాంగ్రెసు సంఘం ఏర్పాటుకు కార్యవర్గం తీర్మానించింది.

షిల్లాంగ్‌లో సైనికుల యోగక్షేమాలను పరామర్శిస్తున్న రక్షణ శాఖ మంత్రి శ్రీ బన్సీలాల్.

క్రీస్తుపూర్వం సౌరాష్ట్రలో విలసిల్లిన "ప్రభాస్ సంస్కృతి" అవశేషాలు

హూస్టన్, ఏప్రిల్ 19— గుజరాత్‌కు చెందిన సౌరాష్ట్ర ప్రాంతంలో క్రీస్తు పూర్వం సుమారు 1500 సంవత్సరాలనాడు ప్రచారంలో వున్న "ప్రభాస్ సంస్కృతి"ని తెలియజేసే రాతి కట్టడాలు చెక్కింటిని పురాతత్వ పరిశోధకులు కనుగొన్నారు.

గుజరాత్ ప్రభుత్వం పురావస్తు పరిశోధన శాఖ, ఢక్కన్ కాలేజి పురాతత్వ పరిశోధన శాఖ ప్రభాస్ పట్టణవద్ద ఈ త్రవ్వకాలను సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

ఢక్కన్ కాలేజి పురావస్తు పరిశోధన శాఖ ప్రధానాచార్యుడు డాక్టర్ ఎస్.బి. దేవ్ ఈ పరిశోధన కృషిని పర్యవేక్షిస్తున్నారు. ఆయన "సమాచార్" ప్రతినిధితో మాట్లాడుతూ, దేశవిభజన తర్వాత లభించిన పిండులోయ నాగరికత మొదటి అవశేషాలు ఈ ప్రాంతానికి చెందినవేనని తెలిపారు.

ఈ ప్రాంతంలో ఒక ప్రత్యేకమైన సంస్కృతిగల ప్రజలు నివసిస్తూ వుండే వారు. హరప్పన్ శకం ముగిసేవరకు ఇది సజీవంగానే వుంది.

కొన్ని ప్రదేశాలలో విస్తృతంగా త్రవ్వకాలు జరిపినప్పటికీ, ఈ ప్రాంతానికి సింధు నాగరికత ఏ విధంగా ఎప్పుడు వ్యాపించిందో స్పష్టంగా తెలియజేసే ఆధారాలు ఇంతవరకు లభింపలేదని డాక్టర్ దేవ్ అన్నారు. ప్రభాస్ పట్టణ్ మెరవల్ సమీపాన సోమనాథ్ నుంచి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో వుంది.

ప్రభాస్ సంస్కృతి సింధు నాగరికత చివరి దశల్లోనే సమకాలికమైనదేనని, అయితే, అది ప్రత్యేకమైన వ్యక్తిత్వాన్ని కలిగి వుండేదని, అక్కడి నివసించిన ప్రజలు అపురూపమైన వస్త్రాలు, ఆభరణాలు వినియోగిస్తూ వుండే వారని డాక్టర్ దేవ్ చెప్పారు.

ఎగువ గంగనుంచి ఢిల్లీకి కాల్వద్వారా నీటి సప్లయి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19— మీరట్ జిల్లాలోని ముర్రత్ వద్దనుంచి గంగ నుంచి కాలువలుగుండా రాజధాని ఢిల్లీకి 25 కిలోమీటర్ల దూరం నీటిని సరఫరా చేసే పథకానికి శంకుస్థాపన చేసిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

8.38 కోట్ల రూపాయల వ్యయం కాగల ఈ పథకంవల్ల ఢిల్లీలో ప్రస్తుతం రోజూ లభిస్తున్న 17.5 కోట్ల గాలన్ల నీటికి అదనంగా మరి 10.8 కోట్ల గాలన్లు లభిస్తాయి.

ఈ నీటిని సరఫరా చేయడానికి 2.6 మీటర్ల వ్యాసంలో, పదిమీటర్ల పొడవున నిర్మించిన గొట్టపుతూలాను ప్రత్యేక ఇంజనీరింగ్ పైపుల్యానికి ప్రతీక.

ఇంత పెద్ద వ్యాసంగల గొట్టాలను స్వదేశీ యంత్రాలతో యు. పి. లో జరిగినదే సంస్థ తయారు చేసింది.

ఈ పైపులు కొన్నిచోట్ల నేలలో 10 మీటర్లలోతున, కొన్నిచోట్ల ఐదుమీటర్ల లోతున పాతడం జరిగింది. ఇవి మొత్తం పన్నెండు కిలోమీటర్ల పొడవునా పనిని కూడా గుర్తుపట్టవలసివుంది. అందుకోసం అట్టిపెట్టనున్నారట్టున్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణంలో మొత్తం 40 మంది ఇంజనీరు పాల్గొంటున్నారు. ఈ ప్రాజెక్టు దూరంవరకు కూడా తట్టు కొనగల విధంగా రూపొందించారు.

అట్టిపెట్ట నిర్మాణంలో మూడింట ఒక వంతు పూర్తయింది. ఈ అట్టిపెట్ట ఉత్తర ప్రజలకు సరఫరా, హిండన్ నదీ జలాలను, మళ్ళించేందుకు మట్టిలో దాంను నిర్మించవలసి వున్నది.

దుగ్గిరాల కాలేజీ నూతన భవనానికి 24 వ తేదీన ముఖ్యమంత్రి శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19—దుగ్గిరాలలో నూతనంగా నిర్మించబడ్డ కంకిపాటి నాగభూషణ జూనియర్ కళాశాల భవనాలకు ఈ నెల 24 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన చేస్తారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షత వహిస్తారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పీరూహనేని వెంకట నారాయణ, ఎమ్మెల్సీ శ్రీపతి ఉమేష్ ఉపన్యసిస్తారు.

ఈ నెల 27న మద్రాస్‌లో ప్రపంచ వాతావరణ సదస్సు సమావేశం

మద్రాసు, ఏప్రిల్ 19— ప్రపంచ వాతావరణ సంస్థ, ఆసియా, పసిఫిక్ మహాసముద్ర ప్రాంత దేశాలలో ఉపానులు, ఆర్థిక, సాంఘిక వ్యవహారాలను పరిశీలించే సంఘం తృతీయ సమావేశానికి కేంద్ర ప్రభుత్వ వినోద యాత్రలు, పౌర విమాన యాన శాఖల మంత్రి శ్రీ రాజబహదూర్ వచ్చే మంగళవారంనాడు ఇక్కడి ప్రారంభోత్సవం చేస్తారు. ఈ సంఘం సమావేశాలు వారం రోజులు జరుగుతాయి.

జాతీయ జనాభా విధానానికి కేంద్ర ఆరోగ్య మండలుల మద్దతు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19—ఆరోగ్య పరుండ నియంత్రణ కేంద్ర మండలుల సంయుక్త సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రకటించిన జాతీయ జనాభా విధానంపట్ల సమావేశం హర్షం ప్రకటించి, ఆమోదాన్ని తెలియజేసింది.

వైద్య విద్యకు సంబంధించిన "కేంద్రం కార్యవిధానాన్ని, దాని అమలుకు సంబంధించిన పిల్చుంది విజయాలలో రెండు తీర్మానాలు చేసిన సిఫారసులను స్థానిక సమావేశం ఆమోదించింది.

ఆరోగ్య రక్షణ సర్వీసులను మారు అందేలా పటిష్టపర్చడానికి తీర్మానాలు సిఫారసు చేశాయి.

ప్రతి రాష్ట్రం ఆరోగ్య, వైద్య విద్య విధానం సంబంధ బోర్డును ఏర్పాటు చేయాలని స్థానిక సమావేశం తీర్మానంలో కోరింది.

అంధత్వ వ్యాధివల్ల దేశానికి పదివేల కోట్ల మేరకు నష్టం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17—అంధత్వం వల్ల దేశానికి చెట్టుబడి రూపంలో 5వేల కోట్ల రూపాయలేగాక ఆదాయంలో రూపాయి వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతోంది. అందులు సమాజంపై ఆధారపడడంవల్ల దేశానికి ఆర్థిక నష్టం ఇంకా ఎక్కువ అవుతున్నట్టు ఇటీవల లోకసభలో మంత్రి చేసిన ప్రకటనవల్ల తెలుస్తున్నది.

దేశంలో శిక్షణపొందిన నేత్రవైద్య నిపుణులు ఒక మామిడి నైపుణ్యం పొందినవారు మొత్తం 9500 మంది వున్నారు. అయితే నేత్రవైద్యులు దేశానికి 60 వేలమంది అవసరం.

దేశంలో 25 లక్షల మంది అంధులైన పిల్లలు వున్నారు.

ఆహార లోపంవల్ల, దెబ్బల వల్ల కంటిచూపు కోల్పోతున్నారు.

భారతీయ వైద్య పరిశోధన మండలి చెందిన నిపుణుల బృందం విద్యార్థులకు సానిపెడుతూ రాష్ట్రం ప్రకారం విషయంలో ఇటీవల సర్వే జరగగా 25 లక్షల మంది 14వేల మందికి "రెటినిటిస్" లోపించిన కారణంగా అంధత్వం ప్రాప్తించినట్టు వెల్లడైంది.

ఇండియాలో కంటిచూపు దెబ్బతినడానికి, అంధత్వానికి కుష్ఠాలు (55శాతం) కారణం) ట్రాకోమా (అయిదు శాతం) కళ్ళకు క్రిమిదోషం (15శాతం)మరియు (మూడు శాతం) ఆహారం లోపం కారణమని తెలిసింది.

1995 నాటికి ఇండియా జనాభా 85 కోట్లకు చేరుతుందని అంచనా. అప్పటికి 20 లక్షల మందికి అంధత్వం అవసరం కావచ్చును.

నేత్రవ్యాధులు, అంధత్వం ప్రాప్తించిన వారిలో బాలామందికి ఈ దుస్థితి రాకుండా ముందుగానే నివారించవచ్చు.

దుర్గిరాల కాలేజీ నూతన భవనానికి 24 వ తేదీన ముఖ్యమంత్రి శంకుస్థాపన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19—దుగ్గిరాలలో నూతనంగా నిర్మించబడ్డ కంకిపాటి నాగభూషణ జూనియర్ కళాశాల భవనాలకు ఈ నెల 24 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు శంకుస్థాపన చేస్తారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య అధ్యక్షత వహిస్తారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ పీరూహనేని వెంకట నారాయణ, ఎమ్మెల్సీ శ్రీపతి ఉమేష్ ఉపన్యసిస్తారు.

నగరంలో సింథటిక్ డ్రగ్ కర్మాగారం విస్తరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19— దేశంలో మందులతయారు చేసే అతిపెద్ద సంస్థ అయిన ఐ. డి. పి. ఎల్. ను కేంద్ర ప్రభుత్వం విస్తృత పరచబోతున్నది. సింథటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు శ్రీ యశ్‌పాల్ కపూర్ ఈ విషయాన్ని వెల్లడించారు.

ప్రస్తుతం శ్రీమతి ఇందిరా గాంధి 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పర్చడంలో మార్గాలను రూపొందించడానికై సమావేశమయిన ఈ సంస్థల కార్మికుల యూనియన్ సభలో ప్రసంగిస్తూ, ఉత్పత్తిని పెంచడానికి, సంస్థ అభివృద్ధికు కార్మికులు రోడ్డువేయాలని అయన ఉద్బోధించారు. కార్మికులు, యాజమాన్యం మధ్య సుహృద్భావ సంబంధాల అవసరతను ఆయన నొక్కిచెప్పారు.

పౌర సరఫరాలశాఖ కేంద్ర ఉప మంత్రి శ్రీ జి. వెంకటస్వామి ప్రసంగిస్తూ శ్రీ యశ్‌పాల్ కపూర్ నాయకత్వంలో కార్మికుల సమస్యలన్నీ సామరస్యంలో పరిష్కారమవుతాయన్న విశ్వాసాన్ని వెలిబుచ్చారు.

ప్రస్తుతం ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమం కార్మికుల స్థితిగతులను మార్చివేసిందని కేంద్ర గృహ నిర్మాణ శాఖ సహాయ మంత్రి శ్రీ హెచ్.ఆర్. భగత్ అన్నారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. మోహనరెడ్డి సమావేశ సమర్పణ చేశారు.

జంటనగరాలవార్తలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ ఏప్రిల్ 19—యువజన కాంగ్రెసు నాయకుడు శ్రీ సంజయ్ గాంధి ప్రతిపాదించిన పటుస్నూత్ర పథకం ప్రకారం ఈ నెల 25వ తేదీనుంచి ప్రారంభించబడ్డట్టు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఓ. హనుమంతరావు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

"చెట్టునాటడం", "మురికివాడల నిర్మూలన" మొదలయిన కార్యక్రమాలను యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చేపడతారు.

చాత్మినార్ క్రాస్ రోడ్డునుంచి టూర్ బండ్ వరకు కొత్తగా నిర్మించిన రోడ్డు పొడవునా చెట్లువేయడాలు, గాంధి నగర్ యువకేంద్రాలలో ఖాళీ స్థలాలను తొలగిస్తారు.

డివిజనల్ అకౌంటెంట్ల సమస్యల పరిశీలనకు కమిటీ

మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 19-అకౌంట్సు శాఖకు ఆడిట్ శాఖనుంచి విడదీసిన పర్యవసానంగా, డివిజనల్ అకౌంటెంట్లకు సంబంధించిన సమస్యలన్నింటిని పరిశీలించి, తగు నిర్ణయాలుచేసే నిమిత్తం ఉద్యోగ విరమణ చేసిన సీనియర్ అధికారి ఒకరు చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేస్తుందని మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు నిన్న ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ డివిజనల్ అకౌంటెంట్ల సంఘం 18 వ సర్వసభ్య సమావేశానికి మంత్రి శ్రీ కృష్ణమూర్తినాయుడు నిన్న ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ పైన పేర్కొన్న ప్రకటన చేశారు. ఆయన తన ప్రసంగంలో డివిజనల్ అకౌంటెంట్లను రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పరిధిలోకి గైకొన్నప్పటి నుంచి వారు చేసిన సేవలను ప్రశంసించి, వారికి న్యాయం జరిగిస్తామని హామీ ఇచ్చారు.

సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీమతి ఆర్. కృష్ణవేణి కీలక అధ్యక్షత వహిస్తూ, అత్యధిక సామర్థ్యంతో పనిచేయ వలసిందిగా ఉద్యోగులను విజ్ఞప్తి చేశారు.

ప్రొఫెసర్లు, పబ్లిక్‌వర్క్సు శాఖల ఆర్థిక సలహాదారు శ్రీ కె. వి. పటాభిరామ ప్రసంగిస్తూ, డివిజనల్ అకౌంటెంట్ల పనితీరును సమగ్ర పద్ధతిలో నిర్ణయించడానికి కేంద్రప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వశాఖ తన శాఖలో ఒక పరిశీలక బృందాన్ని ఏర్పాటు చేయవచ్చునని అన్నారు.

సంఘం అధ్యక్షులు శ్రీ కె. కోదండ రామయ్య ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సుబ్బరాయుడు నివేదిక సమర్పించారు. రెండు శాఖల పర్యవేక్షణలో డివిజనల్ అకౌంటెంట్లు పెట్టిన ఉద్యోగ విరమణ నిర్వహిస్తున్నప్పటికి ఉద్యోగాలలో వారు పదోన్నతి పొందే అవకాశాలు లేనందుకు విచారం వ్యక్తం చేశారు.

సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎన్.సరస్వతి రెడ్డి సరఫరా వచ్చిన సందేశాలు చదివారు. సహాయకార్యదర్శి శ్రీ పద్మనాభరావు వందన సమర్పణ చేశారు.

కార్మికోద్యమం పేరుతో దౌర్జన్యం

ప్రభుత్వం ఉపేక్షించేస్తుందని శ్రీ రఘునాథరెడ్డి హెచ్చరిక

ఖమ్మం, ఏప్రిల్ 19— కార్మికోద్యమం పేరుతో ఎవరిచేస్తున్న దౌర్జన్య సంస్థలను అణచివేయగలమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ రఘునాథరెడ్డి హెచ్చరించారు.

ఆయన నిన్న ఇక్కడకు సమీపంలోని కూసుమంచిలో నీలగిరి జిల్లా ఎస్టేట్ కార్మికుల 26 వ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ కార్మిక చట్టాల ఉల్లంఘనకు కొన్ని మేనేజిమెంట్స్ అనుసరిస్తున్న కార్మిక సంస్థలను "పోషిస్తున్న"పని కూడా ఆయన ఆరోపించారు.

శ్రీ. పుచ్చలపాటి సమావేశాన్ని వేతనాలు ఇవ్వాలన్న చట్టాన్ని ఉల్లంఘించే మేనేజిమెంట్లపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించగలదనీ, పుచ్చలపాటి వేతనాల స్థానంలో శ్రీల వేతనాలను పెంచడానికి బదులు పుచ్చలపాటి వేతనాలను లగ్గించడం జరిగిందని కూడా ఆరోపించారు.

భారత ఆహార సంస్థ విల్వల శక్తి పెరుగుదల

న్యూఢిల్లీ, ఏప్రిల్ 19 — రానున్న మూడు నెలల కాలంలో భారత ఆహార సంస్థ గిడ్డంగులు, విల్వల శక్తి 1.8 కోటి టన్నులకు చేరగలదని ఆశిస్తున్నట్టు సంస్థ వర్గాలు నిన్న తెలియజేశాయి.

1975 సెప్టెంబరు నాటికి భారత ఆహార సంస్థ విల్వల శక్తి 81 లక్షల టన్నులు.

సమాజంలో అణచుగునపడ్డ వర్గాలకు బోపీడీనుంచి విముక్తి కలిగించే చూడ్పుకు సాధించాలని గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారే యువతరానికి విజ్ఞప్తి చేసినట్టు పాట్నా వార్త.

బాపట్ల మునిసిపాలిటీ

టెండరు నోటీసు

బాపట్ల మునిసిపాలిటీలో ఈ దిగువ సూచరించిన పనిని చేయుటకుగాను బాపట్ల మునిసిపల్ కమీషనరుగారిచేగాని, లేక వారి అధికారము పొందినవారిచేగాని బాపట్ల మునిసిపల్ ఆఫీసువద్ద ది. 5-5-1976 వ తేదీ పాదుంతాలం గం॥ 4.00 ల వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. మిగతా వివరములు మునిసిపల్ ఆఫీసులో పనివేళలయందు స్వయముగా గాని, లేఖ ద్వారాగాని తెలుసుకొనవచ్చును

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	ముందుగా చెల్లించవలసిన డిపాజిట్
1.	బాపట్ల మునిసిపల్ హైస్కూలు భవనపు క్రింది అంతస్తులో మేడ మెట్లగది, మొదటి అంతస్తులో మేడ మెట్లగది, మరియు ఉపాధ్యాయుల విశ్రాంతి గది నిర్మించుటకు.	రు. — 21 000/-	రు. 1 050/-

సి. కృష్ణస్వామి,
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్

ది. 12-4-1976

ఆఫీస్ ఆఫ్ ది కమీషనర్, ఎండోమెంట్సు డిపార్టుమెంటు, ఎ. పి. హైదరాబాదు.

నోటీసు అప్లికేషన్ నెం. C1/4894/76-1 ది. 8-3-76

ఎండోమెంట్సు 1966 చట్టం 17 సెక్షను 74 (1) సమరించి నోటీసు

చైర్మన్, ట్రస్టీ బోర్డు శ్రీ రామచంద్రం, మామిడిపాడి (V), నెల్లూరు తాలూకా నెల్లూరు జిల్లా వారు దిగువ నీయబడిన షెడ్యూలులోని ప్రతిపాదించబడిన విక్రయములుగల దాన్ని అమ్మదలచి పరిశీలిస్తున్నారు. దాని మీద నిమిత్తం గల వారుగాని, అభ్యంతరమువుగాని ది. 24-4-76 లోపు ఈ కార్యాలయమునకు వ్రాత పూర్వకంగా సంప్రతింపవచ్చును.

పై విషయమై కమీషనరు వారిచే ది. 24-4-76 మధ్యాహ్నం 2-00 గంటలకు నాంపల్లి, హైదరాబాదు నందలి వారి కార్యాలయంవద్ద విచారణ జరుగును.

హాజరుకాని యెడల పరోక్షమున నిర్ణయం తీసుకొనబడును.

షెడ్యూలు

A) షెడ్యూలు కలిగిన పేరం రూపంలో అమ్మబడనిదో భూమియొక్క వివరము.

B) మునిసిపాలిటీ హద్దులలో ఉన్న దొడల పైప్రస్తావన్నట్టియొక్క అమ్మకమైన భూమి వివరములు సర్వే నెంబరు సమసరించి విస్తీర్ణము హద్దు వంబరు మరియు దోట నెంబరు.

మ.నెం.	పంజా లెక్క పండా	విస్తీర్ణం ఎకరాలు	హద్దులు
189-4	పంజా(పి)	1-92	0-41	తూర్పు : యస్.నెం. : 141-2 (దేవాలయపు భూమి). దక్షిణం : 143-1 మరియు శ్రీ సమ్మారెడ్డి శ్రీనివాసులరెడ్డి. పశ్చిమం : శ్రీ చిగిరి సుబ్బయ్య భూమి. ఉత్తరం : ముసునూరి వెంకట సుబ్బయ్య భూమి
141-1	-డిలో-	0-28	1-37	తూర్పు : మెట్టా రాజగోపాలరెడ్డి మరియు శ్రీ పసల సుబ్బయ్య భూములు యొక్క కొంతభాగం.
150-3	-డిలో-	1-64	8-04	దక్షిణం : కాలవ పశ్చిమం : శ్రీ రాజగోపాలరెడ్డి, శ్రీ అయ్య పర్వయ్య భూమి. ఉత్తరం : శ్రీ అయ్య వర్లయ్య మరియు శ్రీ పావల సుబ్బయ్య భూమి.
141-2	-డిలో-	4-64	22-74	తూర్పు : } కాలవ ఉత్తరం : } దక్షిణం : కోదూరు దక్షిణమ్మ భూమి మరియు దేవాలయపు భూమి 189/4. పశ్చిమం : ముసునూరి వెంకట సుబ్బయ్య భూమి
143-1	-డిలో-	0-36	1-76	తూర్పు : కోదూరు దక్షిణమ్మ భూమి
138-2	-డిలో-	0-31 + 0-06	0-06	} కాలవ దక్షిణం : పశ్చిమం : ఉత్తరం : దేవాలయపు భూమి ఎస్. నెం. 139-4, 141-2
137-3	-డిలో-	0-71	3-48	తూర్పు : శ్రీ చిగిరి సుబ్బయ్య భూమి దక్షిణం : శ్రీ సున్నపరెడ్డి వెంకటయ్య భూమి పశ్చిమం : అంగిలో రమణమ్మ భూమి ఉత్తరం : శ్రీమతి కోదండ వెంకటలక్ష్మి w/o వెంకటయ్య భూమి
92-7	పంజా (w)	0-25 + 4-39	4-39	} తూర్పు ఉత్తరం } దక్షిణం : కాలవ } శ

రక్షణ బడ్జెట్‌లో నౌకాదళం వాటా 10 శాతం పెరుగుదల

—వైస్ అడ్మిరల్ ఎస్. ప్రకాశ్ వెల్లడి

విశాఖపట్నం, ఏప్రిల్ 19 — అగ్ర రాజ్యంవారు హిందూమహాసముద్రంలో పోటీగా తమ నౌకల సముదాయాన్ని చేర్చడంతో దేశ భద్రత సమస్య మరింత జటిలమైనదని తూర్పు మండల నౌకాదళం ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎస్. ప్రకాశ్ అన్నారు. సముద్రతీరదేశాలు తమ నౌకా సంపదను త్వరితగతిని అభివృద్ధి చేసుకొంటున్నాయని ఆయన పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం ఈ పరిణామాలను గ్రహించి తన నౌకా సంపదను పెంచుకొనానికి నిర్ణయం గైకొన్నదని, దీని దృష్ట్యా ఇప్పుడు రక్షణ బడ్జెట్‌లోని నౌకాదళభాగం వాటా సుమారు పదిశాతం మేరకు పెరిగిందని వైస్ అడ్మిరల్ ప్రకాశ్ తెలిపారు.

అయన గతరాత్రి ఇక్కడి అకాశవాణి కేంద్రంలో ప్రసంగిస్తూ మన సముద్రతీర కార్యకలాపాలపట్ల అత్యంత శ్రద్ధ చూపవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంప్రదాయాలను పాటించే గొప్పదేశంగా మనం పేరు పొందినప్పటికి పరాయి పాలనలో పోయి మన సముద్ర విజ్ఞానాన్ని మరచిపోయామని అన్నారు.

కేవలం భూతలానికి సంబంధించిన పదాతి దళాల సంప్రదాయాలను అనుసరించే పరిస్థితికి వచ్చామని ఆయన అన్నారు.

మనం మన సముద్రతీర కార్యకలాపాలను పునఃప్రారంభించవలసిన తరుణం ఆసన్నమైనదని వైస్ అడ్మిరల్ ప్రకాశ్ చెప్పారు.

అందుకు మన దేశ భౌగోళిక పరిస్థితులు ఎంతో అనుకూలంగా వున్నాయని, సముద్ర కోస్తా ప్రాంతంకూడా అపారంగా వున్నదని అన్నారు.

1971వ సంవత్సరంలో జరిగిన యుద్ధం మన నౌకాసంపదపట్ల మనదృష్టిని మళ్ళించడానికి తోడ్పడిందని, మన నౌకాసంపద స్వల్పంగా వున్నప్పటికి దానిలో పసయుద్ధంలో నెగ్గుకురాగలిగామని వైస్ అడ్మిరల్ శ్రీ ఎస్. ప్రకాశ్ అన్నారు.

తరువాత హిందూ మహాసముద్రంలో ఏర్పడిన అంతర్జాతీయ పరిణామాలు కూడా దేశ నౌకా సంపదను వృద్ధి చేసుకోవాలన్న ఆలోచనలు కలుగచేశాయని ఆయన తెలిపారు.

నౌకా దళాల బాధ్యతలు, బొంబే హైలోని మన ఆయిల్ రిగ్‌లు గురించి ఆయన వివరించారు. తూర్పు నౌకాదళం ద్వారా జరిగిన కృషి గురించి ఆయన తెలియచేస్తూ అండమాన్, నికోబార్ దీవులు, లక్షద్వీప్, తమిళనాడు కోస్తాప్రాంతాల సముద్రజలాలలోనున్న పెద్ద, చిన్న నౌకలను స్వాధీనం చేసుకున్నట్లు వైస్ అడ్మిరల్ స్వరాజ్యప్రకాశ్ పేర్కొన్నారు.

తెనాలిలో ఎడ్ల పందెముల ఫలితాల వివరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఏప్రిల్ 19 — ఇక్కడ జరిగిన శ్రీ రమురామ ఆంధ్రప్రదేశ్ ఎడ్ల పందెములు, పశుప్రదర్శనలో ఒంటెద్దు ఇసుకబండి లాగడం, ఎడ్లజతలు ఇసుకబండి లాగడం, బండి లాగడం పోటీలలో నైజాం వారి ఈ క్రింది విధంగా మొదటి బహుమతులు వచ్చాయి.

ఒంటెద్దు—ఇసుక బండి

అరవ నైజా : శ్రీ మువ్వ సుబ్బారావు ఎడ్డు—వరహాపురం, అయిదవ నైజా : శ్రీ మైనేని పున్నయ్య ఎడ్డు—క్రాన, శ్రీ నల్రా కృష్ణమోహనరావు, ఎడ్డు—బూరుమల్లి—సరయ్యక్రంగా, నాలుగవ నైజా : శ్రీ భూపాళ్ళ సుబ్బయ్య ఎడ్లు — అనంతవరం, మూడవ నైజా : శ్రీ ఆళ్ళ సత్యనారాయణరెడ్డి ఎడ్డు — నల్లపాడు, రెండవ నైజా : శ్రీ జి. రామిరెడ్డి ఎడ్డు — చందవరం, ఒకటవ నైజా : శ్రీ జి. రామిరెడ్డి ఎడ్లు—చందవరం.

ఇసుకబండి: నాలుగు పళ్ళలోపు దూడలు

శ్రీ చల్లపాని కుటుంబరావు ఎడ్లు పెంకటాపురం.

19 వ తేదీన వీధివటుడు శ్రీ కృష్ణ, పట్ట, శ్రీమతి విజయనిర్మల వారి 'పాడి పంటలు' చిత్రంలోని ఎడ్ల జతతో ప్రదర్శనమిస్తారు.

ఖమ్మంలో ప్రజాసోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ విద్యుత్శక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి శ్రీ పిడికిల్ల తంగారెడ్డి బహుమతులను అందజేస్తారు.

ఈ సందర్భంగా జవారీ అగ్రోకెమికల్స్ వారు ప్రత్యేకంగా జాక్‌పాట్ బండి లాగుడు, చక్రముల పట్టులో ఎక్కువ దిశాన్ధ చేసిన జతలకు షీల్డులను బహూకరిస్తున్నారు.

గుంటూరు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 19— పట్టణ లయన్స్‌క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షులుగా టి. జె. పి. ఎస్. కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ పి. సుబ్బారావు, కార్యదర్శిగా శ్రీ కె. చక్రపాణిరావు, కోశాధికారిగా శ్రీ కె. ఎం. ఎస్. గుప్త ఎన్నికయ్యారు.

విజయవాడకు కార్పొరేషన్ హోదా

(3వ పేజీ తరువాయి)

చేశారు. డాక్టర్ జంధ్యాల శంకర్ మోత లేటర్‌గా వ్యవహరించారు.

సభలో ఈక్రింది తీర్మానాలు పుట్టాయి. మూపరంపెండింగ్ ఇంజనీర్ శ్రీ ఎస్. కె. ఎస్. హుస్సేన్, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ దంగాల పర్వతాలరావు, రాష్ట్ర విహారయాత్రల అభివృద్ధి సంఘం సభ్యులు శ్రీ పి. భోజారావు, అప్పనేటి శ్రీ డి.వి. పుటుపోత్తమరావు, శ్రీ కె. వి. గోపాలరావు, శాసనసభ్యులు డాక్టర్ దర్శనాలపాటి రామారావు, పత్రికా ప్రముఖులు శ్రీ అప్పి పుటుపు వెంకటసుబ్బారావు, శ్రీమతి కోరాత్యహాల, ప్రభుత్వంలోని సహకారం, శ్రీమతి చెన్నుపాటి విద్య, శ్రీ పాటిబండ సుందరరావు, జిల్లా జర్నలిస్టుల సంఘం కార్యదర్శి శ్రీ టి.వి. జగదీశరావు, శ్రీ వి.ఏ.టి.వి. ప్రసాద్, శ్రీ నేరెళ్ళ లక్ష్మణరావు.

రాయల్ పల్లవ్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీ జి. కృష్ణమూర్తి స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఎస్. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కృష్ణమోహన్ సభకు ఏర్పాటులో ప్రముఖ పాత్ర వహించారు.

పల్లెలు - బస్తీలు

తుని

మొన్న స్థానిక లయన్స్ క్లబ్‌లో మునిసిపల్ కమిషనరు, స్పెషల్ ఆఫీసరు శ్రీ మంత్రరాజు సుబ్బారావు మాట్లాడుతూ, నాటక కళ అత్యుత్తమమైనదని, ప్రజాదరణ పొందిన కళని తెలిపారు. సభకు ప్రెసిడెంటు శ్రీ హనుమంచి రామేశ్వరరావు అధ్యక్షత వహించారు. రవయిత, నటుడు శ్రీ ఎం. సుబ్బారావు క్లబ్బు సెక్రటరీ శ్రీ పొన్నాడ సుబ్బారావు పరిచయం చేశారు.

సత్తుపల్లి

ఖమ్మంజిల్లా సత్తుపల్లిలో లోగడ బ్రాంకు దోపిడి విఫలయత్నం చేసి, ప్రయత్నం ఫలించనందున స్థానిక కంట్రాక్టరు ఇంటిలో కొంత బంగారాన్ని దొంగిలించుకుపోవడం, బయ్యన్నగూడెంలో కన్నమేసి బంగారు నగల దొంగతనం జరిగిన మీదట, సత్తుపల్లి పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. జీవరత్నం నాయకత్వాన కల్లూరు, సత్తుపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్లు మహమ్మద్ యాకూబ్‌బీ, సయ్యద్ అహమ్మద్ తీవ్రంగా కృషి చేసి పర్వతపేట తాలూకాకు చెందిన వల్లకొండి గ్రామస్తుడు పి. చంద్రయ్యను పట్టుకొని పోయిన సొమ్మును స్వాధీనం చేసుకొని కేసుపెట్టగా మరిర మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఒక్కొక్క కేసులో నాలుగు నెలల శిక్షను ఆ దొంగలకు విధించారు.

* * *

ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఇటీవల శ్రీ కోదండరామస్వామి దేవాలయం ప్రాంగణంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు శ్రీ బత్తిన చలమయ్య శ్రీ వి. వి. గుడు నాథశర్మ వారిని "శ్రీ కోదండరామ" శతకాన్ని ఆవిష్కరించారు. సభకు శ్రీ దూపాటి సంపత్కుమారాచార్యులు అధ్యక్షత వహించారు. దేవస్థానం కమిటీ కార్యదర్శి శ్రీ ముంతకలూరి కృష్ణమూర్తి స్వాగతం పలికారు. శ్రీయుతులు పి. కోదండప్రిరాజు, వి. వి. రాధాకృష్ణమూర్తి, ఎం. కృష్ణమూర్తి గ్రంథసముక్ష చేశారు.

వరంగల్లు

స్థానిక బుక్‌బైండర్లు ఇటీవల సమావేశమై "వరంగలు జిల్లా బుక్ బైండర్స్ అసోసియేషన్"ను ఏర్పాటుచేసుకొన్నారు. శ్రీ ఎం. వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో శ్రీ వి. సాంబశివరావు అధ్యక్షులు, శ్రీ ఎం. చిదంబరరావు కార్యదర్శి, శ్రీ కె. వెంకటరత్నం కోశాధికారిగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

మోరి

తూర్పు గోదావరి జిల్లా రాజోలు తహసీల్దారు శ్రీ ఆర్. సూర్యనారాయణ బదిలీచేయబడ్డారు. శ్రీ ఆర్. డి. ఓగా ప్రమోషన్‌తో వెడుతున్న సందర్భంగా అంతర్వేదిపాలెం ఫిర్కా కరణాలు, మనసబులు అంతర్వేదిపాలెంలో మొన్న ఆయనకు సన్మానంచేశారు. శ్రీ చెరుకూరి సింగరాజు అధ్యక్షత వహించారు. ఈ సభలో-పలువురు శ్రీ సూర్యనారాయణ సేవలను ప్రశంసించారు.

ఒంగోలు

ఇటీవల ప్రకాశంజిల్లా అద్దంకిలో మూడు నెలల నాగార్జున సైట్ ఇన్‌స్టిట్యూట్ ప్రభుత్వం జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎ. సర్వేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. సర్వశ్రీ శ్రీ ఎన్. వెంకటేశ్వరరావు ఎం.వి. రాఘవశర్మ, వై ఆర్. కె. శాస్త్రి, పి. హనుమంతరావు, భీమసేనరావు మాట్లాడారు. శ్రీ అవధాని వందన సమర్పణం చేశారు.

తాలూకా కేంద్రాలలో పది పడకలతో ఆయుర్వేద ఆస్పత్రులు

ఇస్లాంపు, ఏప్రిల్ 19—ప్రతి తాలూకా కేంద్రంలోను పది పడకల ఆయుర్వేద, యూనాని, హోమియో ఆస్పత్రులను ఏర్పాటు చేయవలసిందిగా కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కరణ్ సింగ్‌గారు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేదిక్ సంఘం ఇటీవల విజ్ఞప్తి చేసింది.

తాలూకా, జిల్లాకేంద్రాలలో ఇండియన్ మెడిసిన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాలని కూడా సంఘం సూచించింది.

కుటుంబ నియంత్రణ, మలేరియా, పనూచి, కలరా వంటి వ్యాధులు నిర్మూలనలో ఆర్. ఎం. పిలు గణనీయమైన సేవ చేయగలరని, అందువల్ల వారికి తగు శిక్షణ జరపాలని కూడా కేంద్ర మంత్రికి ఈ సంఘం విజ్ఞప్తి చేసినట్లు ఎ.పి.ఎ.ఎస్. ఆర్.ఎం.పిల స్టేట్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఎస్. కాజీద్దీన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

సరసరావుపేటలో శిల్పి సన్మానం

సరసరావుపేట, ఏప్రిల్ 19—ప్రముఖ శిల్పి, చిత్రకారులు, సంప్రదాయానికి చెందిన శ్రీ ఎ. అమరలింగాచార్య స్థానికి గుంటూరు జిల్లా సరసరావుపేటలో విశ్వకర్మ సేవా సంఘం ఆధ్వర్యాన ఇటీవల ఘనంగా సన్మానం జరిగినది. సన్మానపత్రం శ్రీ చిత్రపూరు నాగభూషణాచార్యులు అధ్యక్షత వహించారు. పలువురు శ్రీ లక్ష్మీ లింగాచారి స్థపతి ప్రశస్తిని ప్రశంసించారు.

విశ్వకర్మ సేవా సంఘం తరఫున శ్రీ బేతపూడి సుందరరావుగారు స్థపతిని సత్కరించారు. అనంతరం మంత్రి శ్రీ శ్రీరామమూర్తి ఇష్టదేవ పుష్పదామాల్ల రామారావు స్మారక అర్థ గ్యారంటీని సందర్శించారు. అర్థ గ్యారంటీ పట్టు మంత్రికి శ్రీ జి. రాజారావు స్వాగతం పలికారు. స్థానిక రామారావు చేసిన కళా ఇంజారాయ మంత్రి తెలిపించి, శ్రీ రామారావు చేసిన అత్యుత్తమ కొన్ని కళాఖండాలను ప్రదర్శించారు. శ్రీ సత్యం వెంకటేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

రాజమండ్రి గౌతమి గ్రంథాలయం: మంత్రి సందర్శన

రాజమండ్రి, ఏప్రిల్ 19— రాష్ట్ర సాంఘిక, సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కాళ్లం త్రిరామమూర్తి మొన్న ఇక్కడి గౌతమీ గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ ప్రాచీన గ్రంథాలయాన్ని మంత్రి కొనియాడారు. గ్రంథాలయంలో వున్న 50 ప్రాచీన తాళపత్ర గ్రంథాలను గురించి సమాచారం అడిగి తెలుసుకోవడంలో శ్రీ శ్రీరామమూర్తి ఎంతో ఆసక్తికనబరిచారు. గ్రంథాలయం పట్ల మంత్రికి శ్రీ కె. శ్రీరాములు, లైబ్రేరియన్ శ్రీ ఎస్. నరసింహాచార్య స్వాగతం చెప్పి, గ్రంథాలయాన్ని చూపించారు.

అనంతరం మంత్రి శ్రీ శ్రీరామమూర్తి ఇష్టదేవ పుష్పదామాల్ల రామారావు స్మారక అర్థ గ్యారంటీని సందర్శించారు. అర్థ గ్యారంటీ పట్టు మంత్రికి శ్రీ జి. రాజారావు స్వాగతం పలికారు. స్థానిక రామారావు చేసిన కళా ఇంజారాయ మంత్రి తెలిపించి, శ్రీ రామారావు చేసిన అత్యుత్తమ కొన్ని కళాఖండాలను ప్రదర్శించారు. శ్రీ సత్యం వెంకటేశ్వరరావు వందన సమర్పణం చేశారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నెల్లూరుజిల్లా రాపూరు జూనియర్ కాలేజీ ఆవరణలో సైన్సు బ్లాకు శంకుస్థాపన, పట్టాల పంపిణీ సందర్భంలో ఏర్పాటైన మహాసభలో ఉపన్యసిస్తున్న దృశ్యం

బోధన్ వాగులో మునిగి ముగ్గురు పిల్లల దుర్మరణం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, ఏప్రిల్ 19—బోధన్‌కు చెందిన కంట్రాక్టరు బషీరుద్దీన్ ఇదుపుకు తుమ్రాలు, మనుమడు, (18, 16, 12 సంవత్సరాలు) తమ ఇంటికి కొంతదూరాన వున్న హద్దీ నాలా వాగుకు శుక్రవారంనాడు స్నానానికి వెళ్ళారు.

బాలుడు స్నానంచేస్తూ కాలుజారి లోతు బురదలో నిండివున్న గుంటలో మునిగిపోవడం చూసి అతనిని రక్షించడానికి ప్రయత్నించి వీటిలో దిగిన ఇద్దరు ఆడ పిల్లలు కూడా నీటిలో మునిగిపోయి మరణించారు.

వీరి మృతదేహాలు లభించాయి.

ఈ దుర్ఘటనలో మరణించిన అమ్మాయి సెంట్రల్ ఈ నెల 25 వ తేదీన జరగవలసి వుంది.

ఏడు పశువుల దుర్మరణం

నిజామాబాద్, ఏప్రిల్ 19—ఆర్మూరు తాలూకా గోవిందపేట గ్రామంలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో గడ్డివాములు, వ్యవసాయ పరికరాలు కాలిపోయాయి. అయిదు పశువులు చనిపోయాయి.

నిజామాబాద్ నుంచి అగ్నిమాపక దళాలు వెళ్ళి మంటలను అదుపులోనికి తెచ్చాయి.

ఇటీవల బోధన్ తాలూకా ఎడపల్లికి చెందిన రెండు పశువులమీద పిడుగు పడడంతో అవి దుర్మరణ ప్రదేశంలోని కాలి వెంటనే చనిపోయాయి.

మొన్న నిజామాబాద్ పట్టణంలో దూది బేళ్ళతో నిండివున్న లారీకి అగ్నిప్రమాదం జరిగినది. కొన్నిబేళ్ళు కాలిపోయిన తరువాత అగ్నిమాపకశాఖ వచ్చి మంటలను ఆర్పివేశాయి.

కలప చోరీ

నిజామాబాద్, ఏప్రిల్ 19—బన్సువాడ రేంజి అటవీలలో 30 వేల రూపాయల మేరకు విలువ కలప దొంగరవాణం జరిగినట్టు తన్నరాదికారులు జరిపిన దర్యాప్తులో వెల్లడైనది. కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ వేమూరి బాలయ్య ప్రభుత్వానికి చేసిన ఫిర్యాదు మేరకు విచారణ జరిగినది.

పోలీసులకు ఇండ్లు

నిజామాబాద్, ఏప్రిల్ 19—పట్టణంలో పోలీసు జవానులకు ఇండ్లను నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను కేటాయించినది. డి. ఐ. జి. శ్రీ నల్లానా మొన్న వచ్చి కాంటీ కొరకు కావలసిన స్థలసేకరణ గురించి స్థానిక అధికారులతో మాట్లాడారు.

హోటళ్ళలో రేట్ల తగ్గింపు

నిజామాబాద్ ఏప్రిల్ 19—స్థానిక ప్రజాసంఘాలు హోటళ్ళలో భోజనాలు, టిఫిన్‌బండారాల రేట్లలో 30 శాతం తగ్గించవలెనని ప్రారంభించిన శాంతియుత ఉద్యమంచ్చట్టా బిల్లా కలెక్టర్ శ్రీ ప్రభాకర్ కరణ్ హోటళ్ళ యజమానులను పిలిపించి ఈ విషయమై చర్చించారు.

వడ, ఇడ్లీ, దోసె, బరా స్లేటుపై అయిదు పైసలు, పూర్తి భోజనం రేట్లలో 25 పైసలను తగ్గించడానికి హోటల్ యజమానులు ఒప్పుకొని మొన్నటినుంచి తగ్గింపు రేట్లను అమలుజరిపారు.

వింజమూరు జూనియర్ కాలేజీ భవనానికి శంకుస్థాపన

వింజమూరు, ఏప్రిల్ 19— నెల్లూరు జిల్లా వింజమూరు ఏల్చూరు రంగినాథం జూనియరు కాలేజీ భవన నిర్మాణానికి నెల్లూరు చాంబర్ ప్రెసిడెంటు శ్రీ సి. వి. సుబ్బారాయుడు ఇటీవల శంకుస్థాపన చేశారు.

సభకు కళాశాల ముఖ్యదాత శ్రీ ఏల్చూరు రంగినాథం అధ్యక్షత వహించారు. శ్రీ పూర్ణానంద స్వామీజీ ఆశీర్వదించారు. డాక్టరు శంకరరావు, శ్రీ కె. ఎ. ఎస్. గుప్త, శ్రీ వి. సుబ్రహ్మణ్యం తదితరులు మాట్లాడారు.

కళాశాల వ్యవస్థాపకులు శ్రీ రాజా సత్యనారాయణ కళాశాలను ప్రారంభానికి అవకాశం కల్పించిన ప్రముఖులను తమ కృతజ్ఞతలను తెలిపారు.

తొలుత శ్రీ సుధాకరరావు స్వాగతం పలికారు. శ్రీ శ్రీలక్ష్మణులు వందన సమర్పణతో సభ ముగిసినది.

తెనాలిలో శ్రీ కొత్త రఘురామయ్యకు స్వాగతసన్నాహాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఏప్రిల్ 19—కేంద్ర మంత్రి శ్రీ కొత్తా రఘురామయ్య, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వీరభద్రయ్యనేని వెంకట నారాయణ 24వ తేదీన తెనాలి వస్తున్న సందర్భంలో వారికి స్వాగత మివ్వడానికై ఏర్పడిన ఆహ్వాన సంఘం వారు నిన్న గుంటూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంకి ఆవరణలో సమావేశమై వివిధ కార్యక్రమాలను నిర్వహించడానికై ఉపసంఘాలను ఏర్పాటుచేశారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు శ్రీసన్నపనేని వెంకటరావు, జిల్లా సహకార సంఘం అధ్యక్షులు శ్రీ పుతుంబాక శ్రీరాములు, శాసనసభ్యులు శ్రీ యడ్లపాటి వెంకటరావు, అగ్రికల్చరల్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ శ్రీ అలపాటి సూర్యనారాయణ, కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకి అధ్యక్షులు శ్రీ అలపాటి దర్శారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. రామకోటేశ్వరరావు, ప్రభృతులు ఈ సమావేశానికి హాజరైనారు.

రాష్ట్ర ఎన్నడు ఊరేగింపు, బహిరంగసభ జరపడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

నరసరావుపేట ఉచిత వైద్యశిబిరం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట ఏప్రిల్ 19— లయన్స్ క్లబ్బు ఆధ్వర్యాన గుంటూరు జిల్లా నరసరావుపేటలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మొన్న ఉచిత నేత్ర, శిశువైద్య శిబిరానికి గుంటూరులోని ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు వై. రామచంద్రా రెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ వి.వి. నారాయణ, శ్రీ కె.సూర్యనారాయణ రెడ్డి ప్రసంగించిన పిదప శ్రీ పి. ఎస్.దత్త వందన సమర్పణం చేయడంతో సభ ముగిసినది.

ఖమ్మంలో పోలియో పునరావాస కేంద్రం

ఖమ్మం, ఏప్రిల్ 19 — ఖమ్మంలో 3.50 లక్షల ఖర్చుతో ఏర్పాటుచేసిన పెయింట్ మేరీ పోలియో పునరావాస కేంద్రానికి జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

తొలుత పునరావాస కమిటీ చైర్మన్ రెవరెండ్ జి. ఎస్. లుక్ ముఖ్య అతిథులకు స్వాగతం చెప్పారు. సభలో డోర్నకల్ బిషప్ రెవరెండ్ పి. సాల్మన్ మాట్లాడారు. డాక్టరు లిడా హెచ్. డి. రవడి కేంద్రం నివేదికను చదివారు. కుమారి జ్యోతిహిట్టన్ వందనసమర్పణ చేశారు.

హైదరాబాద్‌లో దుర్బలవర్గాలు, నిరుద్యోగులైన విద్యావంతుల సమస్యలపై జరిగిన ఒక సదస్సులో పాల్గొన్న కేంద్ర రెవిన్యూ, బ్యాంకింగ్ శాఖ మంత్రి శ్రీ ప్రణవ ముఖర్జీని పుష్పహారంతో సత్కరిస్తున్న రాష్ట్ర మంత్రి శ్రీ కె.వి. కేశవులు

పరదరాజస్వామి రిజర్వాయర్ నిర్మాణం అవశ్యకత

కడప్పాలు జిల్లా అర్మూరు తాలూకాలోని శ్రీశైల పుణ్యక్షేత్రానికి తూర్పు దిశగా "మునిమడుగుల సెలయేరు" వుంది. వర్షములు అతవులలో వర్షపాతం హెచ్చుగా వుండడంవల్ల ఇందులో నీరు సమృద్ధిగా వుంటుంది.

ఈ సెలయేరు వర్షములు అతవులుగుండా 15 మైళ్ళు పయనించి శ్రీ పరదరాజస్వామి ఆలయ సమీపాన చెరువు పాలయి పోయిన్నదు. ఈ రెండు పాయల క్రింద ఎనిమిది చెరువులు ఏటి నీరు పారాలు జరుగుతుంది. తద్వారా పది వేల ఎకరాల మామిడి సాగు అవుతున్నది.

అయితే ఈ పది వేల ఎకరాల సాగు వర్షాలమీదనే ఆధారపడి వుంటుంది. ఈ చెరువుల క్రింద పది గ్రామాలలో సాగు జరుగుతుంది. ఆ గ్రామాల జనాభా 50 వేలు. ఈ ప్రాంతంలో ప్రతి ఎకరాకు రెండు సంవత్సరాలైనా అనావృష్టి సంభవిస్తుంది. ఈ ప్రాంతం సుభిక్షంగా వుండాలంటే శ్రీ పరదరాజస్వామి రిజర్వాయర్ పథకాన్ని చేపట్టవలసిన అవసరం ఎంతైనా వున్నది.

మునిమడుగుల సెలయేటికి అడ్డుపడుగుపట్ట రిజర్వాయర్ నిర్మించాలని ఆ ప్రాంత ప్రజానీకం గత 30 సంవత్సరాలుగా ఆందోళన చేస్తున్నది.

ఈ ప్రాంతాన్ని సందర్శించిన డాక్టర్ కె.ఎల్.రావు, స్వర్గీయ ఎస్. వెంకట కృష్ణయ్యర్ వంటి ప్రముఖ ఇంజనీర్లు మునిమడుగుపట్ట రిజర్వాయరు నెలకొల్పవలసిన అవసరత గురించి పేర్కొని చెప్పారు.

దీని నిర్మాణానికి ఖర్చు తక్కువగాను, ఫలితం ఎక్కువగా వుండగలదని కూడా వారు చెప్పారు.

1957 లో మొట్టమొదటిసారిగా ఈ ప్రాజెక్టు పనులను ప్రభుత్వం పరిశీలన జరిపి శ్రీ పరదరాజస్వామి గుడి సమీపాన సరస్సు నిర్మాణానికి 1958లో నిర్ణయించారు. అయితే దీనివల్ల లాభం కంటే నష్టమే ఎక్కువగా వుంటుందని భావించి, అప్పటికి ఆ పథకాన్ని విరమించుకున్నారు.

ప్రజల నిరంతర ఆందోళన ఫలితంగా 1961 నవంబర్‌లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శ్రీ డి. సంజీవయ్య ఆంధ్రరాష్ట్రానికి ఒక రిజర్వాయర్‌ను కేటాయిస్తానని చేశారు. కాని ఆ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కాలేదు.

ప్రభుత్వ జాబ్యంలో పనిగి చేసారిన సైతాంగం శ్రీ శివభట్టాల అధ్యక్షులుగా, శ్రీ మధుకరాచారి సుబ్రహ్మణ్యశర్మ, డాక్టర్ పద్మనాభాచార్యులు కార్యదర్శులుగా శ్రీ పరదరాజస్వామి ప్రాజెక్టు కార్యాచరణ సంఘాన్ని ఏర్పాటు చేసి 1972 నవంబరులో సత్యాగ్రహం చేశారు. అప్పటి కేంద్రజలవిద్యుచ్ఛక్తి శాఖామంత్రి పోర్కం చేసిన కృషివలన సత్యాగ్రహాన్ని విరమించుకున్నారు.

1973 మే 13 వ తేదీన డాక్టర్ కె.ఎల్. రావు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి తన శక్తికొలదీ సహాయం చేయగలనని వాగ్దానం చేశారు. ఆ తర్వాత 1974 మార్చిలో రాయలసీమ అభివృద్ధి సంఘం అధ్యక్షులు శ్రీ కె.వి. నరసప్ప ఆ ప్రాంతాన్ని సందర్శించి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కృషిచేయగలమని వాగ్దానం చేశారు.

1974 మే 30 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కూడా శ్రీ పరదరాజస్వామి ప్రాజెక్టును అయిదవ పంచవర్ష ప్రణాళికలో పూర్తి చేయగలమని చెప్పారు.

శ్రీ పరదరాజస్వామి ప్రాజెక్టు కార్యాచరణ సంఘం అధ్యక్షి, కార్యదర్శులు 1975 మేలో ముఖ్యమంత్రిని, రాయలసీమ అభివృద్ధి సంఘం అధ్యక్షిని, మధ్య తరహా నీటి పారుదల శాఖ మంత్రిని కలుసుకొని ఈ ప్రాజెక్టును సత్వరమే ప్రారంభించవలసిందిగా కోరగా, త్వరలోనే చేపట్టగలమని వాగ్దానం చేశారు. కాని, ఇప్పటివరకు దాని నిర్మాణం ప్రారంభం కాలేదు.

ఒక విలేకరి, ఆత్మకూరు.

తిరుమల బస్సు ప్రమాదంపై చంద్రగిరి ఆర్. డి. ఓ. దర్యాప్తు

తిరుపతి, ఏప్రిల్ 19— గత శనివారం నాడు తిరుపతి - తిరుమల మెట్ల రోడ్డుపై జరిగిన బస్ ప్రమాదంలో 9 మంది మృతి చెందారని, మరి 24 మంది గాయపడ్డారని. ఈ ప్రమాదం గురించి చంద్రగిరి ఆర్. డి. ఓ. శ్రీరామమూర్తి దర్యాప్తు జరుపుతారని చిత్తూరుజిల్లా కలెక్టరు శ్రీ ఎం.ఎస్. రాజాజీ తెలియచేశారు.

ఆయన ఇక్కడి విలేకరులతో మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడ్డవారిని చికిత్స నిమిత్తం అస్పత్రిలో చేర్చారని వారితో ఇప్పటి పరిస్థితి అందోళనకరంగా వున్నదని అన్నారు.

ముఖ్యమంత్రి నిన్న అస్పత్రికి వెళ్ళి అక్కడి చికిత్స పొందుతున్న వారిని చూచారని. ఆయన తన నిధినుంచి ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలకు విడివిడిగా వెయ్యిరూపాయలుగాయపడ్డవారికి విడివిడిగా 500 రూపాయలు ఎక్స్‌గ్రేషియా కింద చెల్లించడానికి సొమ్ము మంజూరు జేశారని జిల్లా కలెక్టరు శ్రీ రాజాజీ పేర్కొన్నారు. రాష్ట్ర రోడ్ రవాణా కార్పొరేషన్ కూడా ఇదే విధంగా మృతులకు చెల్లించడానికి డబ్బు మంజూరు చేసింది.

మృతుల భౌతికకాయాలను వారివారి ఇళ్ళకు పంపడానికి ఏర్పాట్లుచేసినట్లు ఆయన చెప్పారు.

రాజమండ్రిలో ఆక్రమణల తొలగింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 19—తూర్పు గోదావరిజిల్లా రాజమండ్రి పట్టణంలో పెక్కు సంవత్సరాలుగా వీధులలో అక్రమంగా ఆక్రమించుకుని నిర్మించుకున్న కట్టడాలను, ఇతర ఆక్రమణలను పురపాలక సంఘం ప్రత్యేకాధికారి శ్రీ ఎస్.జె. సుందరరావు, పౌరసంబంధ ఆఫీసరు శ్రీ బసవేశ్వరరావు, ఇన్‌స్పెక్టర్లు సర్వశ్రీ జి. వెంకయ్య, టి.సి.వి. రత్నం, కె. సత్యనారాయణ, నిహెచ్, నరసింహారావు, పి. వెంకటేశ్వరరావు ఆధ్వర్యాన మునిసిపల్ సిబ్బంది కడచిన మూడు రోజులుగా తొలగించి వేస్తున్నారు.

రోడ్డును ఆటంకంగా, బహిరంగ స్థలాలలో అనుమతి లేకుండా కట్టిన పెక్కు నిర్మాణాలను వీధి తొలగించివేశారు. కొన్నింటిని నిర్మూలించివేశారు.

ఇలా స్థానిక జాంపేట మార్కెట్టు నుంచి ఇంర్వ్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

పారం S. T. U.

స్కీము నెం. 160/75

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన మిత వ్యయములో కూడుతున్న కో ఆర్డినేటెడ్ రోడ్డు రవాణా సర్వీసు నిర్వహించుటకుగాను, రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకము రచియించుప్రయత్నంలో పున్నదిగాన పబ్లిక్ ప్రయోజనములకొరకు షెడ్యూలు-I లో తెలియపరచినట్లు ఏరియా/రూటులలో రాష్ట్ర రవాణా సర్వీసు అవసరమైనందుకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్సుపోర్టు కార్పొరేషన్‌చే నడిపించేందుకు కార్పొరేషన్ అభిప్రాయపడుతున్నది.

మరియు అందుచేత ఈ అవసరాలకొరకై దిగువ నీయబడిన షెడ్యూలు-II లో తెలియపర్చబడినట్లు రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని సిద్ధము చేసినది. 68-సి. సెక్షన్ క్రింద కోరబడిన విధంగా ఇక్కడ ప్రచురించబడినది.

షెడ్యూలు - I

సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు. రాజమండ్రి - యానాం

షెడ్యూలు - II

1. రూటు (బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు). రాజమండ్రి—యానాం (వయా) కడియం, ద్వారపూడి, అనపర్తి, బలభద్రపురం, పండలపాక, రాయపరం, మామవరం, రామచంద్రాపురం, ద్రాక్షారామం, బలంత్రం, కుయ్యేరు మరియు ఇంజారం (80 కి.మీ.)

2. ఏరియా (బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు) మొపిసిల్ సర్వీసు, స్టేజి కారేజి.

3. పట్టణ సర్వీసులా లేక మొపిసిల్ సర్వీసులా లేక రెండూనా. దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా, ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్‌లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన బస్సులు నడుపుటకు ఉద్దేశింపబడినది.

4. పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను పడవలసిన గరిష్ఠ మరియు కనిష్ఠ వాహనముల సంఖ్య.

అ) గరిష్ఠ సంఖ్య — 10 *
ఆ) కనిష్ఠ సంఖ్య — 5 *
ఇ) టైపు — టెలూన్
ఈ) కేపాసిటీ — 44—60 సీటింగ్ కెపాసిటీ

5. పూర్తిగా లేదా పాక్షికంగా గాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులుగాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతిరూటులు నడిపించదలచిన గరిష్ఠ మరియు కనిష్ఠ ట్రిప్పుల సంఖ్య దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశింపబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశింపబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తుల పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన నడుపుటకు సంకల్పించబడినది.

గరిష్ఠ సంఖ్య — 20 *
కనిష్ఠ సంఖ్య — 10 *

* లేదా అయాసమయములందు ఆంధ్రప్రదేశ్ మరియు పాండిచ్చేరి రాష్ట్ర ప్రభుత్వములు పరస్పర అంగీకారమునకు వచ్చునపరించి

6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చడానికి వీలుగాను, సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ సంకల్పించబడిన స్టేజి కారేజీల సంఖ్య — ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం స్టీటులో 12½% రిజర్వుగా పుంచబడును.

7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ మరియు మరమ్మత్తులకు చేయదలచిన ఏర్పాట్లు. ప్రస్తుతంవున్న మరియు ఉద్దేశించబడిన ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మత్తు సౌకర్యాలను వచ్చు కూరుస్తాయి.

8. ప్రయాణీకుల సౌకర్యానికి సౌలభ్యానికి చేయదలచిన ఏర్పాట్లు — ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాలవద్ద బస్ స్టేషన్లు మరియు దారిపక్కన షెల్టర్లను నిర్మించాలని సంకల్పించబడినది. దీనికి అదనంగా వేసవికాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచినీటి సౌకర్యాల ఏర్పాటు చేయడానికి సంకల్పించబడినది

9. రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ ప్రతులను ప్రదర్శించ సంకల్పించిన స్టాండులు మరియు హల్టులకు చేయదలచిన ఏర్పాట్లు — బస్ స్టేషను నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాల వద్ద టైంటేబులు బోర్డులు ప్రదర్శించ బడతాయి.

10. ప్రయాణీకులు అదనంగా సామగ్రి తీసుకు వెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడినదా — ప్రయాణీకులకు మరియు వారి వ్యక్తిగత లగేజీకి అదనంగా వార్తాపత్రికల పార్సిళ్ళు, వ్యక్తులు పెంటరాని పార్సిళ్ళు మరియు పోస్టల్ మెయిల్ సంచులు అనుమతించ బడతాయి.

11. రాష్ట్ర రవాణా సంస్థ నిర్వహించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా

(సం) అజిత్ సింగ్,
హెూదా : జనరల్ మేనేజర్
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ (రాష్ట్ర రవాణా సంస్థ)

ముషీరాబాద్
హైదరాబాద్
ది 9-4-1976

నోటు : స్కీము ఈ దిగువ వాటికి వర్తించదు:—

1) ఇతర రాష్ట్ర రవాణా సంస్థలకు.
2) టౌన్ సర్వీసు రూట్లలో స్టేజి కారేజి పర్మిట్లు ప్రస్తుతం కలిగివున్నవారు.
3) ఉద్దేశించబడిన రూటులో 8 కి. మీ. కంటే మించని ఓవర్ లాపింగ్ కలిగిన టౌన్ సర్వీసు రూట్లలో భవిష్యత్తులో స్టేజికారేజి పర్మిట్లు కలిగివుండేవారు.
4) ఉద్దేశించబడిన రూటుపు 8 కి. మీ. కంటె మించని ఓవర్‌లాప్ చేయు లక్ష్య రూటు లేక రూటులకు సంబంధించిన వాటిలో ప్రస్తుతం స్టేజి కారేజి పర్మిట్లు కలిగి వున్నవారు.
5) యూనియన్ టెరిటరీ అఫ్ పాండిచ్చేరి యొక్క అవరేటర్లచే నడుపబడుచున్న ఇంటర్ స్టేట్ రూట్లందు స్టేజ్ క్యారేజ్ పర్మిట్లు గలవారు.

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10. Editor : Narla Venkateswara Rao. Resident Editor Nandury Ramamohana Rao.

జమైకా జట్టుచే వికెట్ నష్టపోకుండా 102 పరుగులు

306 పరుగులకు ఇండియా తొలి ఇన్నింగ్స్ డిక్లేర్

కింగ్‌స్టన్ (జమైకా). ఏప్రిల్ 19— భారత, జమైకాజట్ల మధ్య ఇక్కడి సబీనా పార్క్‌లో జరుగుతున్న నాలుగు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో నిన్న మూడవ రోజున ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో ఎనిమిది వికెట్లకు 306 పరుగులతో డిక్లేర్ చేసింది.

మదన్‌లాల్ 44, గావస్కర్ 43 పరుగులు చేస్తున్నారు.

అంతకుముందు జమైకా జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 299 పరుగులు చేసింది. నిన్న ఆట ఆఖరుకు జమైకా రెండవ ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టపోకుండా 102 పరుగులు చేసింది.

తెస్మండ్ లూయిస్ 40, రిచర్డ్‌ఆడిన్ 55 పరుగులతో ఆడుతున్నారు.

భారత ఒలింపిక్ హాకీ జట్టు కెప్టెన్‌గా శ్రీ అజిత్ పాల్

పాటియాలా, ఏప్రిల్ 19— మాంట్రియల్‌లో జరిగే ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు కెప్టెన్‌గా శ్రీఅజిత్‌పాల్‌సింగ్ ఎన్నికయ్యారు.

18 మంది సభ్యులుగల ఈ జట్టుకు శ్రీ బి. పి. గోవింద వైస్ కెప్టెన్.

కొచ్చిన్‌లో అఖిల భారత ఫుట్‌బాల్ పోటీలు

కొచ్చిన్, ఏప్రిల్ 19—ఇక్కడ జరుగుతున్న ఆల్ ఇండియా నెహ్రూ మెమోరియల్ ఫుట్‌బాల్ పోటీలలో నిన్న క్వార్టర్ ఫైనల్ లీగ్ పోటీలో మవత్‌లాల్ (బొంబాయి) జట్టు, సి. ఆర్. పి.(నీముచ్) జట్టును 2—0 స్కోరులో ఓడించింది.

తమిళనాడు రాష్ట్ర టెన్నిస్ పోటీలు

మద్రాసు, ఏప్రిల్ 19 — తమిళనాడు రాష్ట్ర టెన్నిస్ ఛాంపియన్‌గా నిన్న శ్రీ శంకర్‌కృష్ణన్ గెలుపొందారు. ఆయన శ్రీ జె. రాయప్పపై గెలుపొందారు. మహిళా ఛాంపియన్‌గా లక్ష్మి మహాదేవన్ విజయం సాధించారు.

ప్రకాశం జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్

ఒంగోలు, ఏప్రిల్ 19—ఇటీవల వంగూరులోని జిల్లా పరిషత్తు హైస్కూలులో జరిగిన జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారులు, అధికారుల సమావేశంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఏర్పాటు చేయడానికి నిశ్చయించారు. సమావేశానికి శ్రీ చేబ్రోలు నరసింహారావులు అధ్యక్షత వహించారు.

అసోసియేషన్ కార్యవర్గానికి ఈ కింది వారు ఎన్నికయ్యారు: ప్రధాన పోషకులు శ్రీ బండ్ల శివబాబయ్యనెట్టి, పోషకులు సర్వశ్రీ ఎం. రామచంద్రారెడ్డి, ఎస్. శ్రీరామమూర్తి, ఎం. రంగారావు అధ్యక్షులు శ్రీ చేబ్రోలు నరసింహారావులు ఉపాధ్యక్షులు సర్వశ్రీ కె.వి. సుబ్బారావు, రావూరి ఆంజనేయులు, టి. సత్యనారాయణ. బి. సుబ్బారెడ్డి, కార్యదర్శి శ్రీ వి. పాపారావు సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు ఆర్.వి. ఆంజనేయులు, వెంకటేశ్వర్లు. కోశాధికారి శ్రీ ఎం. సుబ్బారావు మరి కొమ్మిది మంది సభ్యులుగా ఎన్నికయ్యారు

హాకీ క్రీడాకారుడు శ్రీ ఎన్. మూర్తి మృతి

బెంగుళూరు, ఏప్రిల్ 19— భారత హాకీ జట్టు మాజీ సభ్యుడు శ్రీ ఎన్.మూర్తి గత రాత్రి చనిపోయాడు. 49సంవత్సరాల వయస్సుగల శ్రీ మూర్తి 1956-57, 58-59లలో భారత హాకీ జట్టులో ఆడాడు.

ప్రస్తుతం ఆయన కర్ణాటక హాకీ జట్టు కోచ్.

నూతన ఆర్థిక కార్యక్రమం అమలుకు ప్రజలసహకారం

అహమ్మదాబాద్‌లో శ్రీ జగ్‌జీవన్‌రామ్ విజ్ఞప్తి

అహ్మదాబాద్, ఏప్రిల్ 19—దళితవర్గాలను దోపిడీనుంచి విముక్తి చేసే లక్ష్యంతో ప్రధాన మంత్రి ప్రకటించిన 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని లక్ష్యశుద్ధితో అమలు పర్చడానికి తోడ్పడవలసిందని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ దేశ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ఆర్థిక కార్యక్రమం అమలుకాకపోతే దళిత వర్గాలు ఈ అన్యాయాలను ఇక ఎక్కువ కాలం సహించజాలవని ఆయన హెచ్చరించారు.

గుజరాత్ దళిత వర్గాల ప్రథమ వదస్సుకు ముఖ్య అతిథిగా శ్రీ జగ్‌జీవన్‌రామ్ హాజరయినారు. ఈ సదస్సును గుజరాత్ పి.సి.సి. ప్రెసిడెంట్ శ్రీ హితేంద్రదేశాయ్ ప్రారంభించారు కేంద్ర ఉప మంత్రి శ్రీ జగన్నాథపహాడియా కూడా ప్రసంగించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి ప్రతినిధులు హాజరైనారు.

1971 లో ప్రధాన మంత్రి దారిద్ర్యం నిర్మూలనకు పిలుపునిచ్చారని, 20 సూత్రాల పథకం క్రింద కులరహిత, వర్గరహిత సమాజాన్ని స్థాపించే లక్ష్యసాధనకు నిర్దిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించినట్టు కూడా శ్రీ జగ్‌జీవన్‌రామ్ పేర్కొన్నాడు.

హరిజనులను సమున్నతంచ వలసిన అవశ్యకత ఆర్థిక రంగంలోనే కాదని సామాజిక, మతపరమైన రంగాలలో కూడా కలదని ఆయన ఉద్ఘాటించారు.

హరిజనుడు సంపద కూడ పెట్టుకున్నా విద్య నార్జించినా కూడా అగ్రకులాల వారు గౌరవించరని ఆయన విమర్శించారు.

హిమాలయాలలో పర్వతారోహకుల విశ్రాంతికి కుటీరాల నిర్మాణం

శ్రీనగర్, ఏప్రిల్ 19—పర్వతారోహకులు. ఉల్లాసంకోసం పర్వతప్రాంతాలలో విహరించేవారి ప్రయోజనంకోసం జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం భారతీయ పర్వతారోహణ సంస్థ సహకారంతో ఎత్తైన ప్రాంతాలలో అల్పాయిన్‌హట్స్ నిర్మించాలని జమ్ము కాశ్మీర్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

టూరిజం శాఖ పర్వతారోహణ విభాగం ప్రతినిధి మాట్లాడుతూ, ప్రారంభంలో గంగాదా సరస్సు సమీపంలో హరముఖ్ వద్ద రెండు కుటీరాలు, సోనామార్గ్ సమీపంలోని కిష్టాసాగర్ వద్ద రెండు కుటీరాలు నిర్మించనున్నట్లు చెప్పాడు.

కుటీరాలు నిర్మించడానికి సంకల్పించిన ప్రాంతాలు భూమికి 3,600 మీటర్ల ఎత్తున కలవని. ఇవి పర్వతారోహణకు అనువరిచితమైనవేనని ఆయన అన్నాడు.

ఇరవై మంది అడిక్ వాసులకు పర్వతారోహణలో గైడ్స్‌గా శిక్షణ గరపడానికి భారతీయ పర్వతారోహణ సంస్థ సహాయం చేసేందుకు ముందుకు వచ్చింది

పర్వతారోహకులు కష్టాలలో వున్నపుడు ప్రస్తుతం వారికి వైద్యం సహాయంచేస్తున్నది. ఇక నుంచి పూర్తి పరికరాలను ఈ సంస్థ సేకరించుకొంటున్నట్టు కూడా వివరించాడు.

గడువుకు ముందుగానే లక్ష్యంమేరకు బొగ్గు ఉత్పత్తి

నాగపూర్, ఏప్రిల్ 19—ఇరవై సంవత్సరాలకు సాధించవలసిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని కడచిన రెండు సంవత్సరాలలో సాధ్యమైనట్టు కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

వెస్టరన్ కోలఫీల్డ్ కంపెనీకి చెందిన గనులను మూడురోజులపాటు పరిశీలించిన అనంతరం నిన్న ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆయన అలా అన్నారు.

బొగ్గును ఎగుమతిచేసే అవకాశాలు వున్నవా అని ప్రశ్నించగా ప్రస్తుతానికి నేపాల్ బంగ్లాదేశ్‌లకు ఎగుమతి జరుగుతున్నదని, మరే ఇతర దేశాలకు చేయడం లేదని. నౌకాశ్రయాలలో సరకు రవాణాకు యంత్ర సౌకర్యాలు లేకపోవడమే కారణమని కూడా శ్రీ పంత్ పేర్కొన్నారు.

జపాన్ ఐరోపా ఉమ్మడి మార్కెట్ దేశాలు, బ్రెజిల్ మనదేశంలో ఉత్పత్తి అయ్యే బొగ్గుపట్ల ఉత్సాహం చూపుతున్నందువల్ల ఆయా దేశాల మంత్రిత్వ శాఖలతో సంప్రతింపుచున్నట్టు కూడా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి వివరించారు.

పెట్రోలు ధరలు పెరిగిపోయినప్పటి నుంచి పెట్రోలుకు బదులు బొగ్గు వాడుతున్నట్టు, ఫలితంగా ఇప్పటివరకు పది లక్షల టన్నుల పెట్రోలు ఆదాచేసినట్టు ఆయన వెలియడేశారు.

జూన్ 12,13 తేదీలలో రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల ఉద్యోగుల సమావేశం

హైదరాబాద్, ఏప్రిల్ 19 — రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఇటీవల ఇక్కడ సమావేశమై జూన్ 12 13 తేదీలలో సంఘ సర్వ సభ్య సమావేశం జరుపుటకు నిశ్చయించింది.

సమావేశానికి ముఖ్య మంత్రి శ్రీ జలగం వెంగళరావు, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ బాబ్బం శ్రీరాములమూర్తి, కేంద్ర హోం మంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి, షెడ్యూల్డ్‌కులాలకు చెందిన పార్లమెంట్ శాసన సభ్యులను ఆహ్వానించుటకు నిశ్చయించినట్టు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ. ఆంజనేయులు మొన్న ఒక ప్రకటన చేశారు.

ఆకాశవాణి

బుధవారం, ఏప్రిల్ 21

విజయవాడ

ఉ॥ 7-30 వార్తావ్యాఖ్య: ఆర్.గోపాలకృష్ణ. 7-45 చిత్రతరంగిణి, 8-30 కర్రా ఉమామహేశ్వరరావు: గానం, సా॥ 5-45 లలితసంగీతం: వి.ఎల్. జగదీశ్వరి, 9-45 సంగీత పంచికా కార్యక్రమం స్వరలిపి: చుండూరి వసంతకుమారి ప్రసంగం వర్ణాలలో స్వరకల్పనకు మార్గం: ఎన్.సి.హెచ్ కృష్ణమాచార్యుల పోదాహరణ ప్రసంగం ఆంధ్రదేశంలో సంగీత కుటుంబాలు— ద్వారంవారు: ద్వారం భావనారాయణరావు ప్రసంగం, "ఏల రాడాయెనే"—బైరవజాఫళి డి.కె.ఎట్టహ్మాళ్: గానం.

హైదరాబాదు—ఎ

సా॥ 5-45 సుశీలాదేశిగన్: గానం. 7-45 మెట్టపేద్యపు మెలకువలు: జార్జరెడ్డి జె. వెంకటేశ్వర్లు, 8-00 మీరు కోరిన పాటలు.

హైదరాబాదు—బి

సా॥ 9-00 సుగుణా కల్యాణ్‌పూర్ గానం.

యువవాణి: ఉ॥ 7-05 గీతం: సితార్. సా॥ 6-10 వి. సంధ్యారాణి: గానం.

విశాఖపట్టణం

మ॥ 1-05 జి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం: గానం. సా॥ 6-55 ఉషఃకాంతులు 8-00 రాగలహరి, 9-30 షేక్ చినమౌలా సాహెబ్: నాదస్వరం.

కడప

ఉ॥ 6-40 సుభాషితాలు: ఆచార్యజీరెడ్డి చెన్నారెడ్డి, 7-30 వి. ఎస్. నారాయణన్, కొక్కొండ సుబ్రహ్మణ్యశర్మ: వయొలిన్ యుగళం. 8-30 చిత్రమంజరి. మ॥1-00 ఎం. ఎస్. గోపాలకృష్ణన్: వయొలిన్ టి. చౌదయ్య: వయొలిన్. సా॥ 5-45 తమిళ, బెంగాలీ, ఉర్దు, కన్నడ భావగీతాలు. 8-00 శ్రోతలుకోరిన పాటలు.

మద్రాసు—ఎ

ఉ॥ 8-20 వనజా నారాయణన్: గానం మ॥ 12-02 లలితారాఘవన్: వయొలిన్. 2-10 ఆర్. జయలక్ష్మి: వీణ. సా॥ 8-45 తిరువళ్ళేలి జిల్లా జానపదగేయాలు.

మద్రాసు—బి

ఉ॥ 7-25 తిరుప్పైజ్ఞానం వటరాజ సుందరం: నాదస్వరం, మ॥ 12-40 హిందూస్థాని సంగీతం. సా॥ 8-15 కుమార్ గంధర్వ: గానం, 8-33 పార్లమెంటులో నేడు, 9-30 నాటిక.

గమనించండి

ఉగాదినాడు జరిగిన డ్రాలో ఈ క్రింది నెంబర్లకు వరుసగా బహుమతులు వచ్చినవి. ఈ నెంబర్లుగల వారు 30-4-1976 తేదీ లోపల వచ్చి తమ తమ బహుమతులను తీసుకొని వెళ్ళవలెను.

202, 835, 192, 258, 571

కె. వి. రావు,
మేనేజింగు పార్టనరు,
నిర్మల్ ఫుట్‌వేర్
పోర్టుగేటు-రాజమండ్రి

ఆంధ్రప్రదేశ్ స్కూటర్సు లిమిటెడ్
ఇప్పటికే అమ్మకం జరుగుచున్నది

Vijai pushpak scooters



వారు దిగువ ప్రదేశములందు డీలర్లను నియమింపదలచినారు

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం, కాకినాడ, తణుకు, గుంటూరు, నెల్లూరు, కడప, ఖమ్మం, కరీంనగర్ మరియు విజాహబాద్.
తమిళనాడు : మద్రాసు, సేలం, తిరుచిరాపల్లి, కోయంబత్తూరు మరియు మధురై.
కర్నాటక : బెంగుళూరు మరియు బళ్ళారి.

ఆసక్తికరమైన పారితోషికాలు మరియు కావలసిన సదుపాయములు కలవాడు అవగా :
* మంచి షో రూమ్ * సర్వీసు స్టేషన్
* మంచి ఆర్థిక స్థితి కలవారు * ఇటువంటి వాణిజ్యంనందు అనుభవం గలవారు

ఎదిరూపాయల విలువగల ఇండియన్ పోస్టల్ ఆర్డరు చెల్లించి పొందిన నిర్ణీత దరఖాస్తును ది 15-5-76 తేదీలోగా దిగువవారికి రుజువు చేయగోరుచున్నాము

ది మేనేజింగ్ డైరెక్టరు
ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ లిమిటెడ్,
40 చెక్ కాలనీ సనత్‌నగర్ హైదరాబాద్ - 500 018

కళకళలాడుతూ తిరిగివచ్చింది రికరి గ్లాసు

గ్లాసులోని రికరి పొడిని ఒక రికరి సీసాలో పోసుకోండి. గ్లాసును యదేచ్ఛగా వాడుకోండి.

ఇప్పుడు ధర 50 పైసలు తక్కువకూడ

తెరువబడిన పాకు పరిమితం

Nestlé రికరి ఇన్‌స్టంట్

దాదాపు డికాక్షన్ కాఫీ ధరకు డికాక్షన్ కాఫీ రుచినిస్తుంది

NRCM-29-76 TEL

"బాటుమాటు సరసంలో ఘాటు పున్నది"

ఏప్రిల్ 28 విడుదల/ఉదయంఆటతో

సురేష్‌మూవీస్

సెక్రటరీ

నిర్మాత: వీరాస్వామినాయుడు దర్శకత్వం: కె.యస్.ప్రకాశరావు

NVKR